RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం
తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



## పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు
2లో..



## తెలంగాణ పర్యాటకానికి పెద్దపీట
అందాల పోటీల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు
ఆయా ప్రాంతాలను సందర్శించేలా కార్యక్రమాలు
2లో..

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :239 | శుక్రవారం 09 మే 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



# యుద్ధం మొదలైంది...
## పాక్‌కు చావుదెబ్బ

2లో
కరాచీ, ఓమ్రారా పోర్టులపై భారత్ భీకర దాడి.. రంగంలోకి ఐఎన్ఎస్ విక్రాంత్ దాని వెంట 26 యుద్ధ నౌకలు.. బ్రహ్మోస్ క్షిపణులతో మెరుపుదాడులు? పాక్‌కు చెందిన 10-12 నౌకలు ధ్వంసం.. 1971 పునరావృతం?

భారత నావికా దళం కరాచీ, ఓమ్రారా పోర్టులపై బ్రహ్మోస్ క్షిపణులతో ఘాటు దాడి చేసింది. పాకిస్థాన్‌కు చెందిన 10-12 నౌకలు ధ్వంసమవడంతో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.

గోడ దెబ్బ.. చెంప దెబ్బ.. ఒకేసారి గట్టిగా.. ఘాటుగా తగిలితే! పాకిస్థాన్ పరిస్థితి ఇప్పుడు ఇదే! పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలనే భారత సైన్యం ధ్వంసం చేసింది! పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగానే దాడులు చేశామని స్పష్టం చేసింది! అయినా.. పాకిస్థాన్ కయ్యానికి సై అంది! సమరానికే సిద్ధమంది! యథేచ్ఛగా ఉల్లంఘనలకు పాల్పడుతూ.. మన సైనిక స్థావరాలు, పౌర ఆవాసాలపై గురి పెట్టింది! బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నుంచే.. భారత్‌లోని 15 నగరాల్లోని సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడికి విఫల యత్నం చేసింది! ఆ దాడులను మన 'సుదర్శన చక్రం' (ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్) తుత్తునియలు చేసింది! ప్రతిగా.. లాహోర్ సహా పాకిస్థాన్‌కు చెందిన తొమ్మిది ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై భారత్ భీకర దాడులు చేసింది.

దాంతో, మరింత రెచ్చిపోయిన పాకిస్థాన్.. డ్రోన్లు, రాకెట్ల వర్షం కురిపిస్తోంది! భారత్ వాటన్నిటినీ గాల్లోనే అడ్డుకుని ధ్వంసం చేస్తోంది! వెరసి, సరిహద్దు గ్రామాల్లో ఇప్పుడు యుద్ధ వాతావరణం నెలకొంది! దీంతో, అటు పాకిస్థాన్, ఇటు భారత్‌తో అమెరికా సంప్రదింపులు జరిపింది. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని సూచించింది! ఆ చర్చలు విఫలమైన మరు క్షణంలోనే పాకిస్థాన్‌కు చావు దెబ్బ తప్పలేదు! అటు క్వెట్టాను బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ స్వాధీనం చేసుకుంది. దాంతో, అక్కడి నుంచి పాక్ ఆర్మీ పలాయనం చిత్తగిస్తోంది! ఆ వెంటనే.. కరాచీ పోర్టుపై భారత నావికా దళం భీకర దాడి చేసింది! అరేబియా సముద్రంలో ఉన్న ఐఎన్ఎస విక్రాంత్ గ్రూపు నుంచి బ్రహ్మోస్ క్షిపణుల వర్షం కురిపించింది! ఇరు దేశాల మధ్య ఇక.. సమరమే!!

- లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం
- పాక్ రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని దాడులు
- భారత్‌లో పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు
- సమర్థంగా తిప్పికొట్టిన రోణ దళాలు
- ఆయా ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణలో అధికారులు
- భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న పాక్

## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే
ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం
అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్
దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి
సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు


2లో

## పౌరులకు జాతీయ జెండాతో అంత్యక్రియలు చేస్తారా
2లో..

శవపేటికలపై పాక్ జెండాలు కప్పడంలో అర్థం ఏమిటో
పాకిస్థాన్‌లో ఇలాంటి ఆచారం ఉందేమో
ఉగ్రవాదులు లక్ష్యంగానే భారత్ దాడులు
గతంలో దాడులకు సంబంధించిన వివరాలు ఎన్నో ఇచ్చాం
పాక్ దేనికీ సరైన సమాధానం ఇవ్వలేక పోయింది
విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి





2లో..

## ఉగ్రవాదాన్ని ఎగదోస్తే.. మీకు నూకలు చెల్లినట్లే

భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిందే
దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తే తాటతీస్తాం
ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ర్యాలీలో సిఎం రేవంత్

"బ్రిటిష్ పాలకుల చేతుల్లో ఎన్నో చిత్రహింసలు ఎదుర్కొని శాంతియుత నిరసనల ద్వారా మహాత్మాగాంధీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు. అదేసమయంలో పాకిస్థాన్‌కు కూడా స్వేచ్ఛావాయువులు పీల్చుకునే అవకాశం కల్పించాం. అప్పటి నుంచి ఇప్పటి వరకూ మనం పొరుగుదేశాలతో శాంతియుతంగా వ్యవహరిస్తుంటే.. పాకిస్థాన్ పాలకులు మనల్ని రెచ్చగొట్టేలా సరిహద్దుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నారు. మా సహనాన్ని పరీక్షిస్తే..ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా మీకు సరైన సమాధానం చెప్పాం. మీరు మీ దుష్టపన్నాగాలు ఆపేంత వరకూ కొనసాగిస్తాం.


2లో..

## మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు.

వైద్య సేవల కోసం
భారీగా నిధుల వెచ్చింపు
ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన
పాల్గొన్న నలుగురు మంత్రులు

## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరఫున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బంద్యోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా... వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్తాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటు-వంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలపక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్తాన్‌లో, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్యా ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్తాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్
÷-టస్రైక్స్‌లో మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

## పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

న్యూఢిల్లీ: భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు- భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. చైనాకు చెందిన హెచ్‌క్యూ-9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్‌లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడింది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు- విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మోర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇదిలావుంటే కరాచీ, లాహోర్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేయడానికి భారతదేశం డ్రోన్‌లను ఉపయోగించిందని పాకిస్తాన్ పేర్కొంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు క్షిపణి దాడులు చేసిన ఒక రోజు తర్వాత, లాహోర్, కరాచీలపై భారతదేశం డ్రోన్ దాడులు ప్రారంభించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. ఇలా ఉండగా, భారత్ ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తోంది. పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై భారత్ డ్రోన్ దాడి చేసింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసింది. అటు-, రావల్పిండి హెడ్ క్వార్టర్ పైనా భారత్ డ్రోన్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్ మీడియా ముందుకొచ్చి ప్రపంచ దేశాలతో లబోదిబోమంటూ మొరపెట్టుకుంటోంది. లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. మరోవైపు, కరాచీ విమానాశ్రయాన్ని సాయంత్రం 6 గంటల వరకు మూసివేసినట్లు- పాకిస్థాన్ ప్రకటించింది.

## మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

ఖమ్మం: ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు- ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు- ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు- చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ- వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు.

# యుద్ధం మొదలైంది...

లాహోర్:అరేబియా సముద్రంలోని ఐఎఫ్ఎస్ విక్రాంత్ బ్యాటిల్ గ్రూప్ నుంచి బ్రహ్మోస్ క్షిపణుల వర్షం కురిపించింది. ఈ దెబ్బకు పోర్టు మంటల్లో చిక్కుకుంది. అక్కడి 10-12 భారీ నౌకలు ధ్వంసమయ్యాయి. 1971 తర్వాత కరాచీ పోర్టుపై భారత్ దాడి చేయడం ఇదే తొలిసారి. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత వార్తా కథనాలు వెలువడ్డాయి. దీనికి సంబంధించి అటు పాక్, ఇటు భారత సైనిక వర్గాల నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. కానీ, నావికా దళంలోని ఉన్నతస్థాయి వర్గాలను ఉటంకిస్తూ పలు టీవీ చానళ్లు, వెబ్‌సైట్లు కథనాలను ప్రసారం చేశాయి. అలాగే, పాకిస్థాన్‌లోని కీలక నావికా స్థావరాలపైనా భారతీయ నావికా దళం దాడులు చేసినట్లు సమాచారం. ఓవైపు.. అత్యంత కచ్చితత్వంతో ఉగ్ర స్థావరాలపై దాడులు చేసిన భారతీయ వైమానిక దళం.. ఆ తర్వాత పాకిస్థాన్ రాకెట్, డ్రోన్ దాడులనూ సమర్థంగా అడ్డుకుంటోంది. తాజాగా, భారత నావికా దళం కూడా రంగంలోకి దిగింది. అరేబియా సముద్రంలో ఉన్నఐఎఫ్ఎస్ విక్రాంత్ నుంచి క్షిపణి దాడులకు శ్రీకారం చుట్టింది. పాక్ కీలక నేవీ స్థావరాలపై క్షిపణుల వర్షం కురిపించింది.భారీ విధ్వంసం సృష్టించింది. ఫలితంగా, పాకిస్థాన్ తీర ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. రక్షణ శాఖ వర్గాల కథనం ప్రకారం.. అరేబియా సముద్రంలోఐఎఫ్ఎస్విక్రాంత్‌తోపాటు 26 భారతీయ యుద్ధ నౌకలు ఉన్నాయి. గురువారం అర్ధరాత్రి సమయంలో కరాచీ, ఓమ్రారా పోర్టులపైఐఎఫ్ఎస్ విక్రాంత్ క్షిపణుల వర్షం కురిపించింది. ఆ సమయంలో కరాచీ నగరమంతా ఆకాశంలో నల్లగా పొగ కమ్మేసింది. పోర్టులో పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. పది నుంచి 12 నౌకలు పూర్తిస్థాయిలో ధ్వంసమైనట్లు రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. కరాచీ పోర్టులోని కీలక ప్రాంతాలు కూడా మంటల్లో అంటుకున్నాయని, దాంతో, స్థానికులు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారని వివరించాయి. దాడుల్లో రెండు పోర్టులు తీవ్ర స్థాయిలో ధ్వంసమయ్యాయని, పాకిస్థాన్ రక్షణ సామర్థ్యాన్ని ఇది తీవ్రంగా దెబ్బతీస్తుందని స్థానిక వర్గాలు తెలిపాయి. అదే సమయంలో.. ఇదే అదనుగా స్వతంత్ర దేశాన్ని కోరుతున్న బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ రంగంలోకి దిగింది.

# శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ శంకుస్థాపన




తిరుపతి: ఆవిష్కరణ, పెట్టుబడి కలిసేచోట భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సృష్టించే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఏపీని ఎలక్ట్రానిక్ పవర్‌హౌస్‌గా మార్చేందుకు బాటలు వేస్తున్నామన్నారు. ఈరోజు ఎల్జీ యూనిట్‌కు మాత్రమే కాదు.. ఏపీ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు కంటే పెద్దది. ఇది రాష్ట్రంతో పాటు- దేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. రూ.5వేల కోట్లకు పైగా పెట్టుబడితో రాష్ట్రానికి ప్రపంచస్థాయి తయారీ యూనిట్‌ను ఎల్జీ తీసుకొచ్చింది. 'మేడ్ ఇన్ ఆంధ్రా నుంచి మేడ్ ఫర్ ది వరల్డ్' వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుందని లోకేశ్ అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా శ్రీసిటీ-యూనిట్‌లో ఎల్జీ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు, ఏపీ భవిష్యత్తుపై సీఎం చంద్రబాబు నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంతో పాటు- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నామని లోకేశ్ అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ ఇగురువారం పర్యటించారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. రూ. 839 కోట్లతో ఐదు అనుబంధ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి భూమి పూజ చేయడంతో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకునే దిశగా రాష్ట్రంలో మరో అడుగు పడింది. రూ. 5,001 కోట్ల పెట్టుబడిలో భాగంగా 2 వేల ఉద్యోగావకాశాలను కల్పించనున్నారు. ఎల్జీ తమ సంస్థలు ఏర్పాటు- చేయడంతో ఇక్కడ ఎల్జీ సిటీ- ఏర్పడనుందని లోకేశ్ అన్నారు. విదేశీ సంస్థల ప్రతినిధుల రాకపోకలకు రాబోయే నాలుగు సంవత్సరాల్లో తిరుపతికి అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని చెప్పారు. పరిశ్రమలు తీసుకు రావటానికి మంత్రులు, కలెక్టర్లు మాత్రమే కాదని..ప్రతి నియోజక వర్గం మరో నియోజక వర్గంతో పోటీ- పడాలని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు-కు అన్ని రకాలుగా తోడ్పాటు- అందిస్తామని తెలిపారు. ఎల్జీ సంస్థ రూ.5000 కోట్లతో ఏర్పాటు- చేస్తున్న పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటిస్తున్న నేపథ్యంలో ముందస్తు అనుమతితో కేబినెట్‌కు రావడం లేదని సమాచారం ఇచ్చారు. శుక్రవారం సత్య సాయి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు కేబినెట్ సమావేశానికి మరో మంత్రి పయ్యావుల కేశవ్ హాజరు కాలేదు. విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా కేబినెట్ భేట-కి మరో మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరుకాలేదు. ఈ మేరకు మంత్రులు ముందస్తు అనుమతి పొందారు.

## పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

హైదరాబాద్: హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు
ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు-కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ-ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు- ద్వారా ల్యాండ్ గ్రెబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మితోపాటు- పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.


## తెలంగాణ పర్యాటకానికి పెద్దపీట

**హైదరాబాద్:** అంతర్జాతీయ అతివల అందాల పోటీలతో తెలంగాణ టూరిజానికి మహర్దశ పట్టనుంది. ఇక్కడికి వచ్చే వారంతా తెలంగాణ లోని ప్రధాన పర్యాకట కేంద్రాలను సందర్శించనుండంతో వాటి ప్రాముఖ్యత ప్రపంచానికి తెలియనుంది. ముఖ్యంగా గ్రామీణ పర్యాటకం వెలుగులోకి రానుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇందుకు అనుగుణంగా భారగా ఏర్పాట్లు చేసింది. ఆహుతును పర్యాటక ప్రాంతాలకు తీసుకుని వెళ్లేలా ఏర్పట్లు చేసింది. తెలంగాణ పర్యాటకం అంటే రాజధాని హైదరాబాద్ మాత్రమే. మిస్ వరల్డ్ ఈవెంట్ ల నిర్వహణను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పర్యాటకంను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది.

ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలుపడంతో పాటు- తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపే
అవకాశం లభిస్తుంది. నాగార్జునసాగర్ బుద్ధవనం , బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్తూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ, సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడింది. ప్రాచీన భారతీయ వాస్తుశిల్పం అద్భుతమైన నమూనాగా నిలిచింది.

కాకతీయ రాజవంశం వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట. 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా, వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళాతోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోటకు ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియ జేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది. ములుగు జిల్లా పాలంపేట వద్ద ఉన్న రామప్ప గుడి, కాకతీయ సామ్రాజ్యం వాస్తు శిల్ప సంపదకు ప్రతీక. ఇది 13వ శతాబ్దంలో గణపతి దేవ మహారాజు పాలనలో నిర్మించబడింది. ఈ శివాలయానికి ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పాలు, సుందరమైన నృత్య ముద్రలు, పురాణ కథలను చిత్రించే శిల్పాకృతులు అద్భుతంగా ఉంటాయి. 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించబడిన ఈ దేవాలయం చుట్టూ సహజ సుందరమైన చెరువు, హరిత వనాలు ఉన్నాయి. పోచంపల్లి ప్రాంతంలో నేతన్న మేధస్సుతో తయారయ్యే పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ నేతకళలో నూలు లేదా పట్టుదారాలను డైలో ముందుగా రంగు వేసి, సంక్లిష్టమైన జ్యామితీయ నమూనాలతో నేస్తారు. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.. 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామీణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శించనున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్టు థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు. అలాగే ఈ నెల 14న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్టును సందర్శిస్తారు. ఇదే
రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు.

## పౌరులకు జాతీయ జెండాతో అంత్యక్రియలు చేస్తారా



న్యూఢిల్లీ:పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ చేపట్టిన సైనిక దాడుల్లో కేవలం ఉగ్రవాదులను మాత్రమే హతమార్చినట్లు- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పౌరులు చనిపోయారన్న పాకిస్థాన్ ఆరోపణలను ఆయన ఖండించారు. భారత సైనిక దాడుల్లో మరణించిన ముగ్గురు ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు హాజరైన చిత్రాన్ని విక్రమ్ మిస్రీ ప్రదర్శించారు. శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి ప్రభుత్వ లాంఛనాలతో పౌరులకు అంత్యక్రియలు నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. మే 7న భారత్ జరిపిన సైనిక దాడులన్నీ జాగ్రత్తగా ఎంచుకున్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాద లక్ష్యాలపైనే అని విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. 'ఈ దాడుల్లో ఎవరైనా పౌరులు చనిపోతే, ఈ చిత్రం మీ అందరికీ ఎలాంటి సందేశాన్ని పంపుతుందో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇది అడగాల్సిన ప్రశ్న. పౌరుల అంత్యక్రియల్లో శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి, ప్రభుత్వ గౌరవం ఇవ్వడం కూడా వింతగా ఉంది. హతమైన వ్యక్తులు ఉగ్రవాదులే. అలాంటి ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు బహుశా పాకిస్థాన్‌లో ఒక ఆచారం కావచ్చు. ఇది మాకు పెద్దగా అర్థం కాలేదు' అని అన్నారు. అలాగే మతపరమైన ప్రదేశాలపై భారత్ దాడి చేసిందన్న పాకిస్థాన్ ఆరోపణలను కూడా విక్రమ్ మిస్రి ఖండించారు. ఇది పూర్తిగా అబద్ధమని అన్నారు. కేవలం ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు సాగాయని అన్నారు. ఇకపోతే పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టామన్నారు. ఈ పాక్ సైన్యం కాల్పుల్లో 16 మంది మృతి చెందినట్లు తెలిపారు. పహల్గామ్ దాడులకు పాల్పడింది తామేనని ఆర్‌టిఎ ప్రకటించిందని, అది లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ అని తెలిపారు. అయితే, అంతర్జాతీయ సమాజానికి పాక్ తప్పుడు సమాచారం ఇస్తోందన్నారు. ఉగ్రవాదులతో తమక సంబంధాలు లేవని పాక్ బుకాయిస్తోందన్నారు. పాక్‌లో టెర్రరిస్టులు లేరని ఆ దేశ మంత్రి నిస్సిగ్గుగా చెబుతున్నారని.. అనేక దాడుల్లో పాక్ ప్రమేయం ఉందని చాలా సార్లు రుజువైందని వివరించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నదే పాకిస్తాన్ అన్నారు. ముంబై సహా భారత్ లో జరిగిన పలు దాడులపై పాక్ హస్తం ఉందన్నారు. ఉగ్రవాదుల డిఎన్ఎ రికార్డులు, వారి అడ్రస్సులు పాక్‌కు అందించామని.. కానీ పాకిస్తాన్ ఏ అంశంలోనూ స్పందించేదని పేర్కొన్నారు. పాక్ ఏ తీవ్రతతో దాడి చేసిందో అదే తీవ్రతతో ప్రతిదాడి చేశామన్నారు. ఉగ్రసంస్థ గురించి ఐరాసకు పూర్తి సమాచారం ఇచ్చామని తెలిపారు.

## ఉగ్రవాదాన్ని ఎగదోస్తే.. మీకు నూకలు చెల్లినట్లే

హైదరాబాద్: ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు- పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు- ఆయన వివరించారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లేనని.. ఇది మా హెచ్చరిక అంటూ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతామని ఆయన తెలిపారు. మేం శాంతి కాముకులమని ఆయన పేర్కొన్నారు. అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే.. వారికి ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం చెబుతామన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

నర్సింహులపేట,ఏప్రిల్ 08,మన సాక్షి:



రానున్న రోజుల్లో భారతదేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని,బూత్ స్థాయి నుండి కష్టపడి పని చేస్తేనే ఫలితం వస్తుందని డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సంస్థాగత పార్టీ నిర్మాణం భవిష్యత్తు,స్థానిక సంస్థల ఎన్నికల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించారు.ఈ సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు,పిసిసి అబ్జర్వర్ రవళి రెడ్డి,నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణ పార్టీ సిద్ధాంతం ప్రకారం కార్యకర్తలు నడుచుకోవాలని,క్రమశిక్షణ పాటించకపోతే ఎలాంటి కార్యకర్తలైనా ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు.పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుండెలో పెట్టి పార్టీ చూసుకుంటుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఎన్నికలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్,వెంకన్న,పొన్నం శ్రీకాంత్, దశ్రునాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, మండల సమన్వయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్,డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్,మండల సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోట సురేష్,రజనీకాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి,శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల అధ్యక్షులు రామకృష్ణ, శ్రీనివాస్, ఉప్పలయ్య, మల్లయ్య, వీరన్న, అనిల్, నరేష్ మధుకర్ రెడ్డి, అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చందనాలంకృతుడై ఆనంద్ బాగ్ ఆనంద నిలయుడు

మల్కాజిగిరి జిల్లా,మే 08,మన సాక్షి:



వైశాఖ శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారికి చందన కాప్పు సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు, అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు ముందుగా ఉదయం విశ్వక్సేన ఆరాధన, కుంభ ప్రదక్షిణ, శిఖర సంప్రోక్షణ అనంతరం శ్రీవారికి శతఘటభిషేకం, 108 గోక్షీరం, సుగంధద్రవ్యాలు, వివిధ రకాల పుష్పాలతో అభిషేకం తరువాత చందన కాప్పు సేవలో చందనాలంకృతుడై ఆనంద్ బాగ్ ఆనంద నిలయుడు కన్నులకు నయానందంగా భక్తులను అనుగ్రహిస్తూ దర్శనం భాగ్యం కలిగించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు మాట్లాడుతూ ఈ వైశాఖ మాసంలో ఎండ తీవ్రతలో స్వామివారికి చల్లదనం కొరకు ఈ చందన సేవను నిర్వహిస్తాము, మన ఆలయంలో ఈ సేవను భక్తుల సహకారంతో ప్రతిఏటా అంగరంగ వైభవంగా చేస్తున్నాము అని అన్నారు.ఈ పూజా కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని సేవించుకున్నారు.

# క్రీడలు జీవితంలో భాగం కావాలి




నారాయణపేట టౌన్,మే 08 మన సాక్షి:

క్రీడలు మానసిక శారీరక దారుఢ్యం పెంచే క్రీడలు జీవితంలో భాగం కావాలని నారాయణపేట ఎస్ ఎస్ కే సమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు, బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖత్రీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను గురువారం ఆయనప్రారంబించారు.అనంతరం నాగురావు నామాజీ మాట్లాడుతూ యువకులు, విద్యార్థుల శరీర దృఢత్వానికి ఉపయోగపడే ఆటలను యువకులు విద్యా ర్థులు ఉప యోగించుకోవాలనిఅన్నారు. అంతేకాకుండా క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు లభిస్తా యనిఅన్నారు.అందుకు గాను చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కే సమాజ్ పెద్దలు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



నారాయణపేట టౌన్,మే 08,మన సాక్షి:

రాష్ట్ర రవాణాశాఖ బీ.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు గురువారం సివిఆర్ భవన్ లో జిల్లా ఆర్టీవో బోర్డ్ సభ్యుడు పోషల్ రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఆర్టీవో బోర్డు సభ్యుడు పోషల్ రాజేష్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనునిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రథసారథిలా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడే మంత్రి పొన్నం ప్రభాకర్ కు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.నారాయణపేట నియోజక వర్గ శాసన సభ్యురాలు డాక్టర్ పర్ణికారెడ్డి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలు రాష్ట్రానికి వన్నెతెచ్చాయని కొనియాడారు.ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి మజ్జిగ లస్సీనీ సరఫరా చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బండి వేణుగోపాల్ ,సరఫ్ నాగరాజు,మాజీ కౌన్సిలర్,వినోద్, పట్టణ అధ్యక్షుడు సలీం,కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోజ్,సూతరి సతీష్,జనార్ధన్, కార్తీక్, డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు ముస్తఫా, ఫరూక్ లు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

నారాయణపేట టౌన్,మే 08,మన సాక్షి:



జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో గురువారం ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 07 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని ఏఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్,మే 08,మన సాక్షి:



లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండా లన్నారు. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/- లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000/- లు, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కోసం 8555813317 నంబర్ లో సంప్రదించాలని సూచించారు.

# భారత సైన్యానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ



నారాయణపేట టౌన్,మే 08,మన సాక్షి:

పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో భారత సైన్యానికి మద్దతుగా వారికి సంఘీభావం తెలుపుతూ గురువారం నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సివిఅర్ భవన్ నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర గా ర్యాలీ నిర్వహించి అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం పాక్ సరిహద్దుల్లో6 జరిగిన కాల్పుల్లో అసువులు బాసిన భారత వీర జవాన్లకు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఎండి. సలీం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి. వేణుగోపాల్ లు మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా ఉగ్రవాద నిర్మూలనకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దేశ భద్రత కు నిదర్శనం అన్నారు. సైన్యం నిర్వహించిన దాడులు దేశం గర్వపడేలా చేశాయన్నారు.దేశంలో ని ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా అందరం ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సరాఫ్ నాగరాజు,ఆర్టివో బోర్డ్ సభ్యుడు పోషల్ రాజేష్, మాజీ కౌన్సిలర్ లు వినోద్, సూర్యకాంత్, మారుతీ, యువజన కాంగ్రెస్ నాయకులు కుర్వ మనోజ్, మసి పవన్, గడ్డం. వినోద్, బండి ఆనంద్, కార్తీక్ మాజీద్ పాషా,సిద్ధన్ లక్ష్మణ్, జనార్దన్,హసనుద్దీన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను సన్మానించిన డిఈవో అశోక్



భీంగల్,మే 08,మన సాక్షి:

భీంగల్ మండలం బెజ్జోరా గ్రామం ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్ఎస్సిలో జిల్లా స్థాయిలో 2వ,3వ స్థానాలు అలాగే మండల స్థాయిలో 1వ, 2వ ,3వ స్థానాలు అదేవిధంగా 22 మంది విద్యార్థులలో 12 మంది విద్యార్థులు 560 పైగా మార్కులు మరియు 22 మంది విద్యార్థులకు 22 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినందుకు డిఈవో అశోక్ విద్యార్థులను సన్మానించడం జరిగింది..

# చలివేంద్రం ప్రారంభం



మందమర్రి రూరల్,మే 08,మన సాక్షి:

వేసవిలో దాహం తీర్చేందుకు మందమర్రి పాల చెట్టునుండి అవడం వరకు వెళ్లే ప్రయాణికుల దాహం తీర్చేందుకు సారంగపల్లి వరిధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గురువారం మండల తహసిల్దార్ సతీష్ కుమార్ పట్టణ ఎస్ఐ రాజశేఖర్ లు చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి నుండి ఆవడం వరకు వెళుతున్న ప్రయాణికులకు దాహం తీర్చాలని సదుద్దేశంతో సారంగపల్లి కాంగ్రెస్ నాయకులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా మంచి ఆలోచన అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎం.పీ.ఓ సత్యనారాయణరెడ్డి పంచాయతీ కార్యదర్శి పుప్పాల సవ్య మాజీ సర్పంచులు పెద్దపల్లి చంద్రకళ ఆసంపల్లి రాజయ్య. నాయకులు రాయమల్లు తాజుద్దీన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తడిసిన వరి ధాన్యం పరిశీలన



మందమర్రి రూరల్,మే 08, మన సాక్షి:

మందమర్రి మండల పరిధిలో గల సారంగపల్లిలో సహకార సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని గురువారం రోజున తహసిల్దార్ సతీష్ కుమార్ సందర్శించి బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగావారు రైతులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.రైతులు లారీల కొరత ఉందన్నారు అలాగే తాసిల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్నికూడాకొనుగోలు చేయడం జరుగుతుందని పై అధికారులుఆదేశాలు తెలపడం జరిగిందనిఅన్నారు.రైతులు ఎవరు కూడా అధైర్య పడకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణరెడ్డి పంచాయతీ కార్యదర్శి పుప్పాల సవ్య మాజీ సర్పంచులు చంద్రకళ రాజయ్య హమాలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెండోరాలో శ్రీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట





భీంగల్,మే 08,మన సాక్షి:

భీంగల్ మండలం మెండోరా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సాయి మందిరంలో ప్రతిష్టాపన ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల చేత గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఉత్సవాల్లో భాగంగా నేడు గురువారం శ్రీ సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన, యంత్ర ప్రతిష్టాపన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.విగ్రహ ప్రతిష్టాపన అనంతరం అభిషేకం, పూర్ణాహుతి, మంత్రపుష్పం సమర్పణ కార్యక్రమాలను చేపట్టారు. అంతకుముందు దీపారాధన, పుణ్యాహవాచనం నవగ్రహ పూజ చేపట్టారు. శ్రీ సాయిబాబా విగ్రహం తోపాటు గణపతి, శివలింగం, దత్తాత్రేయ స్వామి విగ్రహాలను కూడా ఆలయంలో ప్రతిష్టించారు.మెండోరా గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలోని భక్తులు మహిళలు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వేద పండితులు ప్రవీణ్ శర్మ బృందం తోపాటు మెండోరా ఆస్థాన పండితులు నరేందర్, ప్రకాష్ శర్మ లు ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గౌరు రాజన్న, ఉపాధ్యక్షులు గుడిసె సాయిబాబా, కోశాధికారి గాజారి గంగారెడ్డి, డిసిసి డెలిగేట్ కుంట రమేష్, మాజీ సర్పంచ్ రాజేందర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆరె లావణ్య రవీందర్, గాడి వేణు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వివిధ కుల సంఘాల పెద్దలు మహిళలు గ్రామ ప్రజలు తోపాటు చుట్టుపక్కల ఉన్న కొనసముందర్, దేవన్ పల్లి, నర్సాపూర్, ఇనాయత్ నగర్, బషీరాబాద్ బాబానగర్ భీంగల్ గ్రామాలకు సంబంధించిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల,మే 08,మన సాక్షి:**

శబ్ద కాలుష్యాన్ని నిరోధించేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, అధిక శబ్దం కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లను వినియోగిస్తున్న ద్విచక్ర వాహనాల పై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు.గత కొన్ని రోజులుగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ద్విచక వాహనదారులు అధిక శబ్దం కలిగించే సైలెన్సర్ మాడిఫై చేసి అధిక శబ్దాలతో సౌండ్-పొల్యూషన్ చేస్తూ, సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురి చేస్తున్న 130 వాహనాల సైలెన్సెర్స్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని,శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనీఖీలు చేపట్టడం జరిగిందన్నారు.మాడిఫైడ్ సైలెన్సర్లను వాడితే ఆ వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేస్తాం. డ్రైవింగ్ లైసెన్సును కూడా రద్దు చేయొచ్చు. ప్రజల ఆరోగ్యం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్‌ను కొనసాగిస్తూనే ఉంటుంది. జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని కోరారు. ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న వాహనాలను గమనిస్తే సమీప పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్ , టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ ,ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ సిబ్బంది పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**ధర్మారం,మే,8:(మన సాక్షి)**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను గురువారం రోజున ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించారు. ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో 11వ తేదీ ఆదివారం రోజున శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరు కళ్యాణోత్సవ మహోత్సవంలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మపురి క్యాంపు కార్యాలయంలో విప్ అడ్లూరిని కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పత్తిపాక గ్రామంలో పలు సమస్యలు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం దగ్గర హైమస్ లైట్స్ ఏర్పాటు, పత్తిపాక ఎక్స్ రోడ్ నుండి ల్యాగలమర్రి వరకు రోడ్డు నిర్మాణం, గ్రామంలో యువకుల కొరకు ఓపెన్ జిమ్ మంజూరు చేయాలని విప్ అడ్లూరి దృష్టికి తీసుకెళ్లగా త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఏదుల్ల అంజయ్య, ఏఎంసి డైరెక్టర్ కోల శ్రీనివాస్,సీనియర్ నాయకులు బైరి వెంకన్న, పూసల మల్లేశం,అన్నెడ నరసింహారెడ్డి,విజయగిరి లచ్చయ్య, యువశక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రేషవేణి మహేష్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పై సమీక్ష



**శేరిలింగంపల్లి,మే 08,మన సాక్షి:**

గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ తో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విద్యుత్ దీపాల నిర్వహణ కొత్త లైట్ ల ఏర్పాటు పై ముఖంగా హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మంజీరా పైప్ లైన్ రోడ్డు పనులపై మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ సమీక్ష నిర్వహించారు.పనులను వేగవంతం చేయడం,సకాలంలో పూర్తి చేయడం,వీధి దీపాల సమస్యలను పరిష్కరించడం వంటి కీలక అంశాలను కూడా సమావేశంలో ప్రస్తావించారు.గ్రేటర్ హైదరాబాద్ కమీషనర్ బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ స్టాండింగ్ కమిటీ దృష్టికి ఈ విషయాలను చర్చించాలని కూడా ప్రణాళిక వేస్తున్నట్లు ఆయన చెప్పారు. మా కాంగ్రెస్ కేడర్ బృందం కొనసాగుతున్న పనులను పర్యవేక్షిస్తూ,నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి పని చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు అభిషేక్ గౌడ్,ఎలక్ట్రికల్ ఎస్సీ మమతా తదితరులు ఉన్నారు.

# 20న జాతీయ సమ్మె విజయవంతం చేయలి



**నారాయణపేట టౌన్,మే 08,మన సాక్షి:**

కేంద్ర ప్రభుత్వ ము అనుసరిస్తున్న కార్మిక ,కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలని మే 20 జరుగు దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయలని మెప్మా ఆర్పిల యూనియన్ జిల్లా అద్యక్షురాలు సౌభాగ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ పిలుపు నిచ్చారు.గురువారం మెప్మా పిడి భోగేశ్వరులకు సమ్మె నోటీసు అందజేసారు.కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని దేశ సంపదను బడా బాబులకు అప్పజెప్పే నేషనల్ మోనిటైజేషన్ పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశలకు కనీస వేతనం 26 వేలు నిర్ణయించి అమలుచేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ మతోన్మాద విధానాలకు నిరసనగా జరుగు దేశవ్యాప్త సమ్మెను నారాయణపేట జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. సమ్మె నోటీసులు అందజేసిన వార లో మెప్మా అర్పిల మక్తల్ మునిసిపల్ యూనియన్ నాయకురా లు జ్యోతి జోషి మున్సిపల్ యూనియన్ నాయకులు రాధిక తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమీషనర్ ను కలిసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి,మే 08,మన సాక్షి:**



శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ నూతనంగా భాద్యతలు స్వీకరించిన హేమంత్ భోర్కడేని గురువారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది. గచ్చిబౌలి డివిజన్ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అసంపూర్ణంగా ఉన్న పనులను తక్షణమే పునఃప్రారంభించి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించాలని కమిషనర్ ని కోరారు. ముఖ్యంగా చెరువుల అభివృద్ధి, పార్కుల నిర్వహణ, రోడ్ల మరమ్మతులు వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు మెరుగుపరచడంలో సమన్వయంతో పనిచేయాలని కోరుతూ, అభివృద్ధి పట్ల సంకల్పంతో ముందుకెళ్లే దిశగా కమిషనర్ తో పరస్పర సహకారం కొనసాగించాలని పేర్కొన్నారు.


# మైనారిటీ కార్పొరేషన్ సబ్సిడీ దరఖాస్తు చేసుకోవాలి

**రామసముద్రం,మే 08, మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా మండలంలోని ప్రజలు మైనారిటీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో భాను ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారి వయోపరిమితి 21 సంవత్సరాల పైబడి 55 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. అదేవిధంగా మైనారిటీ ధ్రువీకరణ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్ కూడా కలిగి ఉండాలని తెలిపారు.

# ఆయుర్వేదం మన సంప్రదాయ చికిత్స



**శేరిలింగంపల్లి,మే 08,మన సాక్షి:**

ఆయుర్వేదం మన సంప్రదాయ చికిత్స, మందుల ద్వారా ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా అన్నారు. నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందు ఆయుర్వేద ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాస్పిటల్ వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మన ప్రాచీన వైద్య చికిత్సలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద హాస్పిటల్ ను అందరికీ అందుబాటులో ఉండేలా నల్లగండ్లలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఆయుర్వేదం చికిత్స ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు.ఎంతోకాలంగా ఆయుర్వేద చికిత్స విధానాలను అనుసరిస్తున్నానని, తద్వారా 35 ఏళ్ల పాటు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వానికి సేవలందించానన్నారు. మానసిక, శారీరక రుగ్మతలతో పాటు దీర్ఘకాలిక రోగాలకు సైతం మెరుగైన వైద్య చికిత్సలో ఆయుర్వేదంలో అందుబాటులో ఉన్నాయని వైద్యులు ప్రదీప్ నోరి అన్నారు. ఈ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ పవన్ మల్లాడి, కార్యక్రమంలో డాక్టర్ వంశీధర్ అల్లం, డాక్టర్ సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# బిపిఆర్ క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభం



**శంకర్‌పల్లి,మే 08,మన సాక్షి:**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి సింగాపూర్ వార్డులో గురువారం బిపిఆర్ క్రికెట్ కోచింగ్ సెంటర్ ను శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి క్రికెట్ కోచ్ రంజి ప్లేయర్స్ మల్లికార్జున్ ను అభినందించారు. మాజీ ఎంపీపీ వారితో క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు పాపిరెడ్డి, మాజీ కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిసోల్ల శ్రీధర్, వేణుగోపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పై పటిష్ట నిఘా ఉంచాలి: సీఐ సత్యనారాయణ




**రామసముద్రం,మే 08,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మదనపల్లి రూరల్ సీఐ సత్యనారాయణ గురువారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు రికార్డ్ లను పరిశీలించారు. కర్ణాటక భార్డర్ చెక్ పోస్ట్ లను పరిశీలించారు.సీఐ సత్య నారాయణ మాట్లాడుతూ దేశ సరిహద్దుల వెంట ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పోలీస్ శాఖ పౌరుల రక్షణ, శాంతిభద్రత రక్షణలో ముందస్తు భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందని సీఐ తెలిపారు.మండలం కర్ణాటక భార్డర్ లో సిబ్బందిని అందరినీ అప్రమత్తం చేశామనీ,ప్రభుత్వ ఆదేశాల దృష్ట్యా పోలీసులకు సెలవులు రద్దు చేసామని విధుల్లో ఉండేలా ఆదేశాలు ఇచ్చామని,కర్ణాటక భార్డర్ తనిఖీలు నిర్వహిస్తున్నామని సీఐ అన్నారు. సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల దేశ భద్రతకు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు కూడా సోషల్ మీడియా నందు అనుచిత పోస్టింగులు కానీ అనుచిత వ్యాఖ్యలు కాని పెట్టొద్దు అని ,తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయొద్దు అని సీఐ కోరారు. సున్నితమైన పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని చట్టానికి లోబడి నడుచుకోవాలనీ అన్నారు. పౌరులను రెచ్చగొట్టేలా, మతాల మధ్య విద్వేషాలు కలిగేలా ఎవ్వరూ మాట్లాడవద్దు అని కోరారు. అనుమానితుల సమాచారం పోలీసు లకు తెలియపరచాలన్నారు. సోషల్ మీడియా పై పోలీస్ శాఖ పూర్తి స్థాయి నిఘా ఉంచామని సీఐ సత్యనారాయణ తెలిపినారు. బి టె క్, ఇంటర్ చదివే పిల్లలు పై తల్లిదండ్రులు ఒక కన్ను వేసి ఉంచాలని ఫోన్ ఎవరితో మాట్లాడుతున్నారని వారిని అడగాలన్నారు. వారి చదివే కాలేజి వెళ్లి ప్రిన్సిపాల్ ని అడగాలని మా పిల్లలు కాలేజికి టైమ్ కు వస్తున్నారా అడిగి తెలుసు కోవాలని తల్లి దండ్రులకు తెలిపారు.ఈ సమావేశంలో సీఐ సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్ లోకేష్ గంగిరెడ్డి, శ్రీనివాసులు జ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.

# 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి, మే 08,మన సాక్షి:**



మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

ఇంటర్ లో గణితంలో 60 శాతం మార్పులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్స్ మెన్(సివిల్) , డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు బీసీ అభ్యర్థులు 5000 రూపాయలు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 200,500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని , మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బుద్ధవనంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు



**నాగార్జున సాగర్, మే 08, మన సాక్షి :**

ఈనెల 12వ తేదీన మిస్ వరల్డ్ కాంపిటీటర్స్ నాగార్జునసాగర్ లోని బుద్ధ వనాన్ని సందర్శిస్తున్నందున బుద్ధ వనములో మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు నలగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ట శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన మెడికల్ క్యాంపు ఏర్పాటుకై బుద్ధవనం, విజయ విహార్ అతిథి గృహాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 12వ తేదీన మిస్ వరల్డ్ కాంపిటీటర్స్ నాగార్జునసాగర్ ను సందర్శిస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటుకై మిస్ వరల్డ్ కాంపిటేటర్స్ సందర్శించే విజయ విహార్ అతిథిగృహం, బుద్ధవనాన్ని పరిశీలించమన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులు ఎక్కువ సమయం కేటాయించే బుద్ధ వనం వద్ద మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. దీనితో పాటు స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో అన్ని వసతులతో, ఆధునిక మెడికల్ ఎక్యుప్మెంట్స్తో, వివిధ గ్రూపులకు చెందిన బ్లడ్ ప్యాకెట్లను అందుబాటులో ఉండే విధంగా ఒక ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారన్నారు. వీరితోపాటు డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ కేశ రవి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణకుమారి, పెద్దవూర మండల వైద్యాధికారి నగేష్,, విజయ విహార్ మేనేజర్ కిరణ్ కుమార్, బుద్ధవనం ఈవో రవిచంద్ర తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు

**విచారణ కోసం వచ్చిన అధికారులు పై మండిపాటు**

**బడ నాయకుడి అనుచరులకు ఇండ్లు కేటాయింపు**

**ప్రజా ఆగ్రహానికి వెళ్లిపోయిన అధికారులు**



**తొర్రూరు,మే 08, మన సాక్షి:**

ఇందిరమ్మ ఇండ్ల విచారణ కొరకు వచ్చిన అధికారుల పై గిరిజన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన,మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని సోమరపుకుంట తండాలో గురువారం ఉదయం ఇందిరమ్మ ఇండ్ల,విచారణ నిమిత్తం గ్రామానికి వచ్చిన డిప్యూటీ తహసీల్దార్ నరసయ్య, తండా కార్యదర్శి గూగులోత్ రాజును గ్రామస్తులు నిలదీశారు. ఎంపిక ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని,ప్రభుత్వ పథకం కాంగ్రెస్ నేతల చేతిలో రాజకీయ సాధనంగా మారిందని గిరిజనులు ఆరోపించారు. సోమరపుకుంట తండాకు మంజూరైన 10 ఇందిరమ్మ ఇండ్లను ఐదు నుంచి ఏడు ఎకరాల భూమి కలిగిన కాంగ్రెస్ నేతలకే కేటాయించారని, నిజంగా ఇళ్లు లేని పేద గిరిజనులను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా, ఒక కాంగ్రెస్ పార్టీకి చెందిన బడా నాయకుడి కింద పనిచేసే వర్గానికి కూడా ఇల్లు కేటాయించారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా "ఇందిరమ్మ కమిటీ ఎప్పుడు ఏర్పాటు చేశారు? అందులో సభ్యులెవరు? ఎంపికలు ఏ ఆధారాల మీద చేశారో మాకు చెప్పండి" అంటూ తండా వాసులు అధికారులను ఆగ్రహంతో నిలదీశారు. సరైన సమాధానాలు ఇవ్వలేకపోయిన డిప్యూటీ తహసీల్దార్ నరసయ్య మరియు కార్యదర్శి గుగులోతు రాజు అక్కడి నుండి వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్, తిరుపతి, చంద్రశేఖర్, వెంకన్న, యాకమ్మ, అనిల్, సురేష్, సునీల్, బాలు, నాయక్ గ్రూపులోని సురేష్, శాంతమ్మ తదితర గిరిజనులు పాల్గొన్నారు...

## వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**శంకర్‌పల్లి,మే 08,మన సాక్షి:**

విద్యార్థులు, యువత వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు (టీయూడబ్ల్యూజే –ఐజేయూ) ఎం డి సలీమ్ పాషా పిలుపునిచ్చారు. గురువారం శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ శిక్షణా తరగతులను ఎండి సలీం పాష పరిశీలించి పలు సూచనలు చేశారు.వేసవి సెలవుల్లో విద్యార్థులు ఆటలపై దృష్టి పెట్టి సెల్ ఫోన్, టీవీలకు దూరం అవ్వాలన్నారు. ఇలాంటి వేసవి శిబిరాల ద్వారా కోచ్ ల ద్వారా మంచి శిక్షణా పొంది, మెళుకువలు తెలుసుకొని వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాలన్నారు. గతంలో వేసవి క్రీడా శిబిరాలు గ్రేటర్ హైదరాబాద్, అర్బన్ ప్రాంతలకే పరిమితం అయ్యేవని, నేడు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం శుభ పరిణామం అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితియాటానికి ఇలాంటి శిబిరాలు దోహదం చేస్తాయాన్నారు. మోకిల గ్రామానికి చెందిన ప్రముఖ ఉపాధ్యాయ సంఘ నేత, ఎందరో యువ క్రీడాకారులను తీర్చిదిద్దిన పాపగారి ఆశీర్వాదం ప్రత్యేక చొరవ తీసుకుని ఈ క్రీడా శిబిరం విజయవంతం చేయటానికి చేస్తున్న కృషిని సలీమ్ పాషా కొనియాడారు. స్వతహాగా క్రీడాకారునిగా, క్రీడలపై ప్రత్యేక శ్రద్ద కనబరుస్తున్నా శిబిరం ఇంచార్జ్ ఆశీర్వాదం సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ శిబిరంలో పాల్గొంటున్న వారు భవిష్యత్తులో బాగా రాణించాలని, ఈ ప్రాంతానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు, కోచ్ లకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించి వారందరికీ అభినందించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, శిబిరం ఇంచార్జ్ పాపగారి ఆశీర్వాదం మాట్లాడుతూ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో ప్రతి ఏటా ఈ వేసవి శిభిరాన్నీ నిర్వహిస్తున్నట్లు, 13 సంవత్సరాలుగా కొనసాగుతుందన్నదన్నారు. గ్రామంలో క్రీడా ప్రాంగణానికి మంచి స్థలాన్ని కేటాయించి, అన్ని సౌకర్యాలు కల్పించిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి రోజు మోకీల, కొండకల్, బుల్కాపూర్, వెలిమెల, మోకిల తండా, కొండకల్ తండాల నుండి సుమారు 50 మంది హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన
### మాజీ మంత్రి దయాకర్ రావు



**తొర్రూరు,మే 08,మన సాక్షి :**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తూరు గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై,ఆలయానికి విగ్రహాన్ని దానం చేసిన దాతలు, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, "భక్తి భావంతో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి తోడ్పడతాయి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## హైదరాబాద్ మెట్రో బుక్‌ఫెయిర్ పోస్టర్ ఆవిష్కరణ




**శేరిలింగంపల్లి,మే 08,మన సాక్షి:**

మియాపూర్ లో ఈనెల 16 నుంచి 25వ తేదీ వరకు తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హైదరాబాద్‌లోని మెట్రో బుక్ ఫెయిర్ పోస్టర్ ను వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సమాజంలో పుస్తకాల పట్ల అవగాహన పెంచాలని , ప్రస్తుతం సెల్‌ఫోన్‌లలో లీనమైపోయే సంస్కృతికి ప్రజలు అలవాటు పడిపోయారని, ఇటువంటి సందర్భంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ ముందుకు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా పుస్తక ప్రదర్శ కార్యక్రమాలను బ్రహ్మాండంగా నడిపిస్తుందని ఎమ్మెల్యే గాంధీ తెలియజేశారు. హైదరాబాద్‌లో జరిగే మెట్రో బుక్ ఫెయిర్‌ను పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుక్ ఫెయిర్‌లో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని పచ్చిడి చైర్మన్ తెలిపారు. అంతేకాకుండా, పుస్తకాల పట్ల అవగాహన అనేది ప్రతి ఒక్కరికి చాలా అవసరమని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. పుస్తక పఠనం అవసరాన్ని గుర్తించిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, 1956లోనే నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత యువతరం అంతా కూడా సెల్‌ఫోన్‌లలో లీనమైపోతున్నారని, పుస్తకాలను చదవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శేర్‌లింగంపల్లి నియోజకవర్గం అత్యధిక జనాభా, విద్యాసంస్థలు ఉన్నటువంటి ప్రదేశం. అంతే కాకుండా ఐటీ రంగం బాగా విస్తరించిన ప్రాంతం. అన్ని వర్గాల ప్రజలు ఉన్నటువంటి మియాపూర్‌లో బుక్ ఫెయిర్ పెట్టడం చాలా సంతోషకరంగా ఉంది" అని అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, మల్లయ్య, నరేష్ తెలంగాణ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్రమోహన్, ప్రైవేట్ విద్యాసంస్థల(ట్రెస్మ) రాష్ట్ర చైర్మన్ శివరాత్రి యాదగిరి, ఏఐఎఫ్‌డీవై నాయకులు వనం సుధాకర్, దశరథ్ నాయక్ పాల్గొన్నారు.

## జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్




**సూర్యాపేట,మే 08,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటుచేసిన బ్రోస్ ఫౌండేషన్, ఆప్టిమస్ ఫార్మాషూటికల్ సెగ్మెంట్ ఫార్మసిటికల్ లోక్ భారతి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ ద్వారా టి బీ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహారం లోపం వలన టీవీ వస్తుంది కాబట్టి వైద్య సిబ్బంది టీవీ రోగులను గుర్తించి బలమైన ఆహారం, వైద్యం, న్యూట్రిషన్ కిట్లను ఉచితంగా అందించాలని టీవీ రోగుల కొరకు ప్రధానమంత్రి టీబి ముక్తా భారత్ అభియాన్ పీఎం టీబీ ఎంబీఏ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగినది. టీబితో ఇబ్బంది పడేవారు. తప్పనిసరిగా ఆరు నెలల పాటు టాబ్లెట్స్ వాడాలని మధ్యలో టాబ్లెట్స్ వాడకపోతే జబ్బు తగ్గదని సూచించారు. నిక్షయ శివిర్ ద్వారా టిబి రోగులకి అవగాహన టిబి రోగులకి సహాయం చేసేందుకు ఫార్మా కంపెనీలు ఇండస్ట్రీ వారు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయం చేసేందుకు నిక్షేత్రగా ఉండాలని తెలిపారు.. ఈ సందర్భంగా బ్రోస్ ఫౌండేషన్ ద్వారా 4684 కిట్స్, ఆప్టిమస్ ఫార్మాసిటికల్స్ సెగ్మెంట్ లోక్ భారతి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ద్వారా 1429 కిడ్స్ టీబీ పేషెంట్లకు అందించడం జరిగింది ఈ కిట్ నందు ఒక కేజీ కందిపప్పు, అర కేజీ ఆయిల్, కేజీ పల్లీలు, మూడు కేజీల బియ్యం ఒక్కో టిబి పేషెంట్ కి అందించడం జరిగింది. పోషకాలతో కూడిన ఆహారం మందులు తప్పనిసరిగా ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం, డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోహరి, టిబి ప్రోగ్రాం అధికారినీ డా. నాజియా, డా. వెంకట పాపిరెడ్డి పలమరాలజిస్ట్, డాక్టర్ శ్రీశైలం, డిపిఓ ఉమా, సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకి మీ సేవ ద్వారా దరఖాస్తులు

**సూర్యాపేట,మే 08,మన సాక్షి:**



తెలంగాణ ప్రభుత్వం భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి ప్రతిష్టాత్మకమైన భూ/భారతి (భూమిలో హక్కుల రికార్డు) చట్టం 2025ను రూపొ%శీ%దించటం జరిగిందని చట్టం అమలులో భాగంగా రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్‌మెంట్ సహాయం కోసం జిల్లాలో లైసెన్స్ సర్వేయర్‌లకు శిక్షణ ఇవ్వడానికి లైసెన్స్ సర్వేయర్ ల నుండి దరఖాస్తులను మీ సేవ ద్వారా ఈ నేల 5 నుండి 17 వరకు ఆహ్వానించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇచ్చిన తదుపరి జిల్లాల్లో లైసెన్స్ సర్వేయర్లుగా నియమించబడుతుందని కలెక్టర్ తెలిపారు.లైసెన్స్ సర్వేయర్లకి 26 తేదీ నుండి వచ్చేనెల 26 వరకు (50 పని దినాలు) ఇవ్వటం జరుగుతుందని,సర్వేయర్లు17 తేది లోపున మీసేవ సెంటర్ ద్వార ధరఖాస్తు చెసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అన్ని అనుమతులతోనే ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వహణ
### సీబీఎస్ఈ విషయంలో దుష్ప్రచారాన్ని నమ్మవద్దు
### కరస్పాండెంట్స్ అమృత, శ్రీదేవి

**మదనపల్లె టౌన్, మే 08, మన సాక్షి :**



సీబీఎస్ఈ బోర్డు నుంచి అన్ని అనుమతులు తీసుకుని, ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ఇతర పాఠశాలలకు దీటుగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను నిర్వహిస్తున్నామని కరస్పాండెంట్స్ అమృత, శ్రీదేవి తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... పాఠశాల నిర్వహణకు సీబీఎస్ఈ బోర్డు నుంచి తమకు అన్ని అనుమతులు ఉన్నప్పటికీ, కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఢిల్లీ పబ్లిక్‌స్కూల్‌పై కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తమకు పూర్తిగా సహకరిస్తూ, పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. అయితే కొందరు వాస్తవాలను తెలుసుకోకుండా నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. పాఠశాలపై అపోహలు సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ సీబీఎస్ఈ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, కార్యకలాపాలను నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.దుష్ప్రచారాలను నమ్మి ఆందోళన చెందవద్దని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.

## పిల్లలమర్రిలో చెన్నకేశవస్వామి మాస కళ్యాణం

**సూర్యాపేట రూరల్, మే 08,మన సాక్షి:**



సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం ఏకాదశి సందర్భంగా శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి మాస కళ్యాణాన్ని అర్చకులు ముడుంభై రఘువరన్ ఆచార్యులు ఘనంగా నిర్వహించారు. దేవి దేవేరులు ప్రత్యేకంగా అలంకరించి తదుపరి కళ్యాణ క్రతువు పూర్తి చేశారు. అర్చకులు మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లాలో ఉత్తర ముఖం కలిగిన పురాతన ఆలయం పిల్లలమర్రిలో ఉండటం విశేషం అని అన్నారు.వైకుంఠంలో ఉత్తర ముఖం ద్వారా సాక్షాత్తు శ్రీమహా విష్ణువును ఏవిధంగా దర్శిస్తామో అదేవిధంగా ఇక్కడ ఆలయం కొలువు దీరి ఉంటుందని బావిలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గర్భాలయంలో భక్తులకు దర్శనం ఇస్తాయని అన్నారు.కోరినా కోర్కెలు ఆరోగ్య సమస్యలకు ఇక్కడ భక్తులు ముడుపులు కట్టి తమ ఈతి బాధలను తీర్చుకుంటారని ప్రసిద్ధి.అలాయంలో స్వామి లక్ష్మీదేవితో కొలువై ఉండటం విశేషం. భక్తులకు ఆర్థిక పరమైన బాధల నివారణ కొరకు ఇక్కడ 11 ప్రదక్షిణలు చేసి తదుపరి కుంకుమార్చన నిర్వహించి అమ్మవారి అనుగ్రహాన్ని పొందుతారు. అలాయంలో ప్రతి నేల ఏకాదశి రోజున కళ్యాణం, రోహిణి నక్షత్రం రోజున పంచామృత అభిషేకం,శుక్రవారం పుష్పాలంకరణ రెండవ శనివారం సాయంత్రం సహస్ర దీపాలంకరణ సహిత ఊంజల్ సేవ,మూడవ ఆదివారం శ్రీ సుదర్శన నారసింహ సహిత చెన్నకేశవ స్వామి హెూమం భక్తుల సహకారంతో నిర్వహిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ గుకంటి రాజబాబు రెడ్డి,ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్,భక్తులు ముడుంభై సారిక, గవ్వ విజయ లక్ష్మీ,అంకం భిక్షం మల్లీశ్వరి, గవ్వ అహల్య, మెరెడ్డి సువర్ణ,తదితరులు పాల్గొన్నారు..

## పొడుగు శ్రీధర్ పై పోలీసులకు పిర్యాదు


**సూర్యాపేట రూరల్,మే 08, మన సాక్షి:**




శ్రీబాలాజీ ఎస్టేట్స్, కన్స్ స్ట్రక్షన్ మార్కెటింగ్ మేనేజర్ పొడుగు శ్రీధర్ పై రూరల్ పోలీస్ స్టేషన్ లో పిల్లలమర్రి గ్రామానికి చెందిన బాధితుడు చెరుకుపల్లి హరిబాబు పిర్యాదు చేశాడు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పొడుగు శ్రీధర్ అనే వ్యక్తి ఐదు సంవత్సరాల క్రితం బాలెంల శివారులో శ్రీబాలాజీ ఎస్టేట్స్, కన్స్ స్ట్రక్షన్ లో శ్రీగంధం మొక్కల సాగు చేస్తామని, దానిలో అధిక లాభాలు ఉంటాయని, ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిని పక్కకు పెట్టి వ్యాపారం చేస్తున్నానని నమ్మించి ప్లాటు విక్రయించాడని చెప్పారు. ఐదేళ్లుగా మొక్కలు నాటలేదని ప్రశ్నిస్తే, బెదిరింపులకు గురిచేస్తున్నాడని వాపోయాడు. తాను కట్టిన డబ్బులకు ఇచ్చిన రశీదులలో తప్పుడు సంతకం చేసి మోసం చేశాడాని పేర్కొన్నారు. తనను మోసం చేయడమే కాకుండా, బెదిరిస్తున్నా శ్రీధర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోని తనకు అధికారులు న్యాయం చేయాలని కోరారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపిక

**శాలిగౌరారం,మే 08,మన సాక్షి:**



శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని ఆదర్శ కళాశాలలో చదువుతున్న కొప్పుల శ్రీజ సీనియర్ మహిళల జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయింది. ఇటీవల ఆసిఫాబాద్ జిల్లాలోని మందమర్రిలో 54వ సీనియర్ మహిళల రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహించడం జరిగింది . దీనిలో మంచి ప్రతిభ కనబరిచి వల్లాల ఆదర్శ కళాశాలకు చెందిన కొప్పుల శ్రీజ ఈనెల 7 నుండి 12 వరకు తమిళనాడులోని, తిరువన్నాయిలో జరిగే నేషనల్ సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపిక కాబడినది. ఈ కార్యక్రమంలో భాగంగా వల్లాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ మోహన్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందం ఎంపిక కాబడ్డ శ్రీజను పిడి మల్లేష్ ను అభినందించారు.

# ఆర్టీసీ కార్మికుల,ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

**శాలిగౌరారం,మే 08,మన సాక్షి:**

ఆర్టీసీ కార్మికుల, ఉద్యోగుల సేవలు వెలకట్టలేమని, ప్రభుత్వం కష్టాల్లో, నష్టాల్లో ఉన్నప్పటికి వారు అర్థం చేసుకొని సమ్మె విరమించడం అభినందనీయమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం నల్లగొండ డిపో బస్సును మోత్కూర్ మీదుగా ఉప్పల్ ఎక్స్ రోడ్డు వరకు వెళ్ళడానికి శాలిగౌరారం లోని అంబేత్కర్ చౌరస్తా వద్ద ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సామేల్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు బస్సు ఎక్కి టికెట్ తీసుకొని శాలిగౌరారం మండల కేంద్రంలో తిరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ టి సీ లో కింది స్థాయి కార్మికుల నుంచి ఉన్నత అధికారుల వరకు ఆర్ టి సీ సంస్థ సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆర్ టి సీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. యావత్తు తెలంగాణ రాష్ట్రం లో అన్ని డిపార్ట్మెంట్ ల కంటే ఎక్కువగా ఆర్ టి సీ కార్మికులు,ఉద్యోగులు క్రమశిక్షణ తో పాటు తక్కువ వేతనం తో పనిచేస్తున్నారన్నారు.

కార్మికుల, ఉద్యోగుల కృషిని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో గుర్తిస్తుందన్నారు. కార్మికులు సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వం యొక్క ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకొని సమ్మెను విరమించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.సంస్థ కష్టాల్లో ఉన్నప్పటికీ మహిళలను గౌరవిస్తూ వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కలిపించడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క గొప్పతనాన్ని నిరూపిస్తుందన్నారు. శాలిగౌరారం మండలం నుంచి ఇతర ప్రాంతాలకు బస్సులు నడిపించాలని ఆర్ ఎం ను కోరారు.ఈ కార్యక్రమం లో నల్లగొండ ఆర్ టి సీ రీజనల్ మేనేజర్ కొణతం జాన్ రెడ్డి,నల్లగొండ డిపో మేనేజర్ శ్రీనాథ్,డిపో ఏడిసీ శౌరయ్య,లయన్స్ క్లబ్ చార్టర్ అధ్యక్షులు బుడిగె శ్రీనివాసులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నూక కిరణ్ కుమార్ యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ నరిగే నర్సింహా, నాయకులు చామల మహేందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, చింత ధను%శీ%జయ్ వడ్లకొండ పరమేష్, షేక్ ఇంతియాజ్ అహ్మద్, నోముల జనార్దన్,గంట్ల వేణుగోపాల్ రెడ్డి,పుల్లూరి దేవేందర్,గూని వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల గోపినాథ్, బొల్లికొండ గణేష్,బోడ అరుణ్ కుమార్, వేముల భరత్, అన్నెబోయిన అనిల్,జమ్ము అశోక్, బొడ్డు నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# శివాలయానికి 16 లక్షల వాటర్ ప్లాంట్ బహుకరణ




**మేళ్లచెరువు,మే 08,మన సాక్షి:**

మేళ్లచెరువు మండల కేంద్రంలోని శివాలయంలో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను గురువారం ప్రారంభించారు. ఆలయం లో భక్తుల తాగునీటి అవసరాల కోసం దివీస్ లేబరోటరీస్ 2000 లీ.ల సామర్థ్యం గల వాటర్ ప్లాంట్ ను నిర్మించి,ప్రారంభించారు. దివీస్ లేబరోటరీస్ సిఎస్ఆర్ ఫండ్స్ తెలంగాణ ఇంచార్జి, చౌటప్పల్ బ్రాంచ్ కు చెందిన బొప్పూడి కిషోర్ కుమార్,ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డిలు రిబ్బన్ కత్తిరించి ప్లాంట్ ను ప్రారంభించారు. 2 వేల లీటర్ల కెపాసిటీతో రెండేళ్లపాటు ఉచిత సర్వీస్ ఇచ్చేవిధంగా 16లక్షల వ్యయంతో నిర్మించి స్వామి వారికి బహుకరించామని కిషోర్ కుమార్ తెలిపారు.సూర్యాపేట జిల్లాలోని ఆలయాల్లో ఇది తొలివాటర్ ప్లాంట్ అని వివరించారు.భక్తుల తాగునీటి కోసం ఏర్పాటు చేయాలని కోరగానే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు చైర్మన్ శంభిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శాశ్వతంగా భక్తుల తాగునీటి అవసరాలు తీర్చడానికి ఇది ఉపయోగపడుతుందని ఈఓ గుజ్జుల కొండారెడ్డి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రె ఓబిసి చైర్మన్ శెట్టి రామచందర్ రావు, రేనివేషన్ కమిటీ సభ్యులు ఓరుగంటి నరసింహారావు, చాగంరెడ్డి గోవింద రెడ్డి,సుంకర బోయిన చందర్ రావువు,ఉప్పతల శంకర్,కమతం శ్రీనివాసరావు గ్రామ పెద్దలు శాగంరెడ్డి గోవిందరెడ్డి. కాకునూరి వెంకటరెడ్డి, గజ్జల శంకర్ రెడ్డి, గజ్జల కొండారెడ్డి, త్రిపుర నర్సింహారెడ్డి, ముడెం శ్రీనివాస రెడ్డి, సాముల శ్రీనివాస రెడ్డి, బండ్ల బిక్షం ఆలయ అర్చకులు విష్ణువర్ధన్ శర్మ,ధనుంజయ శర్మ,సిబ్బంది కొండారెడ్డి,నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# తడ్కల్ లో రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు



**కంగ్టి, మే 08, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో 2వ వార్డులో మాజీ ఎంపీటీసీ బాలప్ప ఇంటి వద్ద మురికి కాలువలో చెత్త చదరం నిండి నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పంచాయతీ కార్యదర్శి కి చెప్పిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురికి కాలువ శుభ్రం చేయాలని కోరుతున్నారు.

**విద్యుత్తు లైట్లు మరమ్మతులు చేయాలి:**

తడ్కల్ గ్రామంలో విద్యుత్ లైట్లు చెడిపోయి నెలలు గడుస్తున్నా నూతన విద్యుత్ లైట్లు అమర్చడం లేదని పలు కాలనీవాసులు చెప్తున్నారు. అధికారులు స్పందించి చెడిపోయిన విద్యుత్ లైట్లను మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

# ఐకెపి కేంద్రాలలో రైతుల సమస్యలు పరిష్కరించాలి

## కలెక్టరేట్ ముందు రైతుల ధర్నా



**సూర్యాపేట,మే 08,మన సాక్షి:**

ఐకెపి కేంద్రాల్లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లు నాగార్జున రెడ్డి, దండ వెంకట్ రెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో ఐకెపి కేంద్రాలు ప్రారంభమై రెండు నెలలు అయినప్పటికీ ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని నేటికీ పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేదని ఆరోపించారు. ఐకెపి కేంద్రాలలో బస్తాల, లారీల కొరత మూలంగా కొనుగోలుకు తీవ్ర జాప్యం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట అయిన ధాన్యం మిల్లుల వద్ద దింపుకుని సందర్భంగా బాగా ఆలస్యం అవుతుందన్నారు. ఐకెపి కేంద్రాలకు మూడు, నాలుగు రోజులకు లారీలు వస్తున్నాయన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా ఐకెపి కేంద్రాలలో వరి ధాన్యం తడిసిందన్నారు. తడిసిన ధాన్యానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్వి నందాలాల్ పవర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, దేవరం వెంకటరెడ్డి,కొప్పుల రజిత, మేదర మెట్ల వెంకటేశ్వరరావు, పళ్ళ సుదర్శన్, గుమ్మడవెల్లి ఉప్పలయ్య, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మందడి రామిరెడ్డి, దుగ్గి బ్రహ్మం, షేక్ సైదా,నాయకులు బుర్రి శ్రీరాములు, స్టాలిన్ రెడ్డి, కొలిశెట్టి యాదగిరి రావు, జిల్లపల్లి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, రెడ్డి మోహన్ రెడ్డి, వల్లపు దాసు సాయికుమార్, గుంజ వెంకటేశ్వర్లు, దండ శ్రీనివాస్ రెడ్డి, మేరెడ్డి కృష్ణారెడ్డి, సుందరి వీర రాఘవయ్య, వనం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా పోలీసు విస్తృత తనిఖీలు: జిల్లా ఎస్పీ కె. నరసింహ



**సూర్యాపేట,మే 08,మన సాక్షి:**



దేశ సరిహద్దుల వెంట ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా జిల్లాలో పోలీస్ శాఖ పౌరుల రక్షణ, శాంతిభద్రత రక్షణలో ముందస్తు భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. దీనిలో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా సెక్యూరిటీ సిబ్బంది డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది బస్టాండ్ లు, జాతీయ రహదారి, ఫ్లై ఓవర్లు, వ్యాపార సముదాయాలు, ముఖ్యమైన కూడళ్ల వద్ద హై సెక్యూరిటీ తనిఖీలు నిర్వహించామని అన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా సిబ్బందిని అందరినీ అప్రమత్తం చేశామనీ, ప్రభుత్వ ఆదేశాల దృష్ట్యా పోలీసులకు సెలవులు రద్దు చేసి 24 గంటలు విధుల్లో ఉండేలా ఆదేశాలు ఇచ్చామని,ముఖ్య పట్టణాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామనీ అన్నారు. సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల దేశ భద్రతకు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు కూడా సోషల్ మీడియా నందు అనుచిత పోస్టింగులు కానీ అనుచిత వ్యాఖ్యలు కానీ పెట్టొద్దు అని , తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయొద్దు అని ఎస్పి కోరారు. సున్నితమైన పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని చట్టానికి లోబడి నడుచుకోవాలనీ అన్నారు. పౌరులను రెచ్చగొట్టేలా, మతాల మధ్య విద్వేషాలు కలిగేలా ఎవ్వరూ మాట్లాడవద్దు అని కోరారు. అనుమానితుల సమాచారం పోలీసు వారికి తెలియపరచాలనీ అన్నారు. సోషల్ మీడియా పై పోలీస్ శాఖ పూర్తి స్థాయి నిఘా ఉంచినదని తెలిపినారు.

**సెక్యూరిటీ సిబ్బంది విస్తృత తనిఖీలు:**

తనిఖీల్లో పాల్గొన్న డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసు. కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాలలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు,బస్సులు, ప్రయాణికుల లగేజీ, అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు గుర్తించడం లో భాగంగా జిల్లా కేంద్రంలో విస్తృతంగా ఈ తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దు అని కోరారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పదార్థాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేశారు.

# జాలరికి చిక్కిన అరుదైన చేప

**నేలకొండపల్లి,మే 08,మన సాక్షి:**



ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని పైనంపల్లి ఏటిలో జాలరికి అరుదైన చేప చిక్కింది. వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన ఉపేందర్ అనే జాలరి రోజు మాదిరిగానే స్థానిక ఏటి లో చేపల కోసం వలను విసరగా... అందులో అరుదైన చేప చిక్కింది.దెయ్యంబేరు అనే సముద్రం చేప చిక్కినట్లు మత్స్యకారుడు తెలిపారు. అరుదైన చేప ను స్థానికులు పెద్ద సంఖ్యలో తిలకించారు.

# నిస్సార్ అహమ్మద్ కు స్వాగతం



**రామసముద్రం, మే 8, మనసాక్షి :**

అన్నమయ్య జిల్లా మదనపల్లె నియోజకవర్గం, రామసముద్రం మండలం, మాలేనత్తం పంచాయతీ, కొండూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి నూతన గృహప్రవేశం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మదనపల్లె నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృష్ణారెడ్డి నూతన గృహప్రవేశ పూజ కార్యక్రమం కొండూరులో వైభవంగా జరిగింది. నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డిలను కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పేరు, పేరున వీరు పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు, కార్యకర్తలతో కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలలో నెలకొన్న అభిప్రాయం ఏమిటో అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాల తీరు, కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల తీరు ఎలా వుందో ప్రజలు వ్యత్యాసాన్ని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామచంద్ర రెడ్డి, మండల కన్వీనర్ కేశవరెడ్డి,కుసుమ కుమారి,స్టేట్ వైసీపీ బిసి నాయకులు గెవెన్న, వైస్ ఎంపిపి రమణారెడ్డి, నందకిషోర్ రెడ్డి,రాధారెడ్డి పాపిరెడ్డి,తిమ్మారెడ్డి, రెడ్డివీరే గౌడ్, ప్రకాష్,జీకే చంద్ర,రెడ్డెప్పనాయుడు దొర బాబు, హరిప్రసాద్ నాయుడు,మదనపల్లి జడ్పిటిసి ఉదయ్ కుమార్, సుబ్బారెడ్డి, మయూరి రఘునాథ రెడ్డి, వలసపల్లి నాగరాజ రెడ్డి,తట్టి నాగరాజ రెడ్డి, నయీం, రాజు, యూనస్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, గట్టు చంద్ర, తోపాటు మండల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎసౌదీ విదేశాంగ మంత్రి భారత్ రాక విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ

న్యూఢిల్లీ,మే8: భారత్-పాక్ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకొన్న వేళ.. సౌదీ అరేబియాకు చెందిన ఓ జూనియర్ మంత్రి హఠాత్తుగా న్యూఢిల్లీలో దిగారు. దేశ విదేశీ వ్యవహారాల శాఖ జూనియర్ మంత్రి అదెల్ అల్‌జుబైర్ నేడు దిల్లీకి వచ్చి రావడంతోనే మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో చర్చలు జరిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను చల్లార్చే చర్యల్లో భాగంగా ఈ పర్యటన చేపట్టినట్లు-తెలుస్తోంది. దీనిపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్స్‌వేదికగా పోస్టు చేశారు. సౌదీ అరేబియా మంత్రి అదెన్ అల్ జుబైర్‌తో సమావేశం జరిగింది. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని ఆయనకు వివరించానని జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా సౌదీ మంత్రితో భేటీ జరిగింది. ఆ తర్వాత ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చితో మన విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే భారత్-పాక్‌ల మధ్య రాజీ కుదిర్చేందుకు తాము సిద్ధమని ఇరాన్ వెల్లడించింది. ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ.. సోదరుల్లాంటి పొరుగుదేశాలే మాకు అత్యున్నత ప్రాధాన్యం అని పేర్కొన్నారు. అంతేకాదు.. భారత్, పాక్‌లోని తమ దౌత్యకార్యాలయాల సహకారంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గిస్తామని పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను కూడా అరాగ్చి ఎటు-వంటి ముందస్తు సమాచారం లేకుండానే సందర్శించారు. అక్కడి నాయకులతో చర్చించి.. తిరిగి ఇరాన్‌కు వెళ్లారు. ఆ తర్వాత న్యూదిల్లీకి వచ్చారు.

# ప్రధాని మోడీ ..ఓ అనికేత్: పవన్ ట్వీట్

అమరావతి,మే8: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ సంచలన ట్వీట్ చేశారు. ప్రధాని మోదీని అనికేత్ అని అభివర్ణించారు. అనికేత్ ఒక పేరు, ఒక సంకల్పమని తెలిపారు. తన సన్యాసి జీవితంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అనికేత్ అని పిలిచేవారని పవన్ అన్నారు. అనికేత్ అంటే ఇళ్లు లేకుండా అని అర్థం అని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ప్రధాని గురించి పవన్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'అనికేత్' – ఒక పేరు, ఒక సంకల్పం. తన సన్యాసి జీవితంలో, గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీనియస్ అని సంబోధించారు.

# ఆపరేషన్ సిందూర్ పై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు: ఏఎస్పీ మౌనిక

**దేవరకొండ,మే 08,మన సాక్షి:**




సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని.. ఆపరేషన్ సిందూర్ పై తప్పుడు ప్రచారం కఠిన చర్యలు తప్పవని దేవరకొండ ఏఎస్పీ మౌనిక గురువారం దేవరకొండ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ గురించి ఎవ్వరు కూడా తప్పుడు ప్రచారం చేయవద్దని, తప్పుడు ప్రచారాలు ఎవరికైనా షేర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆవిధంగా ఎవరైనా తప్పుడు సమాచారం చేస్తే లోకల్ పోలీస్ వారికి వారి వివరాలు తెలియచేయగలరని,వాట్సాప్ స్టేటస్ లలో, డీపీలు ఎవరు కూడా పెట్టుకోవద్దు అని అన్నారు. అదేవిధంగా పట్టణంలో ఎక్కువ దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు స్వంత జాగ్రత్తలు పాటించాలి,ప్రజలు ఊరికి వెళ్ళిన సమయంలో పోలీస్ స్టేషన్లో విలేజ్ పోలీస్ ఆఫీసర్,వార్డు పోలీస్ ఆఫీసర్ లకు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగతనాలు జరగకుండా పోలీస్ వారికి సహకరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ స్టేషన్ ఎస్ హెచ్ ఓ నర్సింహులు, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# తిరుమలలో ఇక ఆ వంటకాలు బంద్..

**తిరుమల:** తిరుమలకు వచ్చే భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని.. వంటకాలు చేయాలని.. కొండపై ఉండే హెూటల్ యజమానులకు టీటీడీ సూచించింది. దేశంలోని చాలా రాష్ట్రాల నుంచి శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు.. ఆయా రాష్ట్రాల సాంప్రదాయ వంటకాలు అందించాలని హితవు పలికింది. హెూటల్‌లలో పరిశుభ్రత పాటించాలని.. ఎలాంటి లోపాలు ఉండకూడదని తెలిపింది. భక్తులకు నాణ్యమైన ఆహారాన్ని భక్తిశ్రద్ధలతో అందించాలని పేర్కొంది. ఈ సందర్భంగా తిరుమలలోని హెూటల్ యజమానులకు కీలక ఆదేశాలు జారీ చేసింది.

వివిధ రాష్ట్రాల సాంప్రదాయ వంటకాలను అందించాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి.. తిరుమల కొండపై ఉన్న హెూటల్ నిర్వాహకులకు సూచించారు. గురువారం తిరుమలలోని ఆస్థాన మండపంలో హెూటళ్ల నిర్వాహకులు, స్థానికులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలోనే తిరుమల కొండపై ఉన్న హెూటళ్లలో పరిశుభ్రత, నిర్వహణ లోపం లేకుండా చూడాలని కోరారు. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే అందించాలని సూచించారు. తిరుమల యాత్ర భక్తులకు ఒక మంచి అనుభూతిని కలిగించాలని పేర్కొన్నారు. హెూటల్ నిర్వాహకులు చేసే చిన్న చిన్న పొరపాట్ల వల్ల భక్తులు అసంతృప్తి చెందుతున్నారని టీటీడీ అదనపు ఈవో గుర్తు చేశారు. ఈ సందర్భంగా.. తిరుమలలోని హెూటళ్ల యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని.. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సీహెచ్ వెంకయ్య చౌదరీ ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ ఆరోగ్య విభాగం అందించే చెక్ లిస్ట్‌ను నిత్యం పాటించాలని సూచించారు. ఎప్పటికప్పుడు టీటీడీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. తిరుమలలో అన్నప్రసాద భవనంతో పాటు 33 కౌంటర్లలో టీటీడీ నాణ్యమైన భోజనం అందిస్తోందని టీటీడీ అదనపు ఈవో తెలిపారు.

శ్రీవారి సన్నిధిలోని హెూటళ్ల యజమానులు కూడా తిరుమలకు వచ్చే భక్తులకు మంచి ఆహార పదార్థాలను అందించాలని హితవు పలికారు. ఆరోగ్యానికి హానికరమైన చైనీస్ వంటకాలను పూర్తిగా నిలిపివేయాలని ఈ సందర్భంగా సీహెచ్ వెంకయ్య చౌదరీ సూచించారు. హెూటల్ సిబ్బంది సంప్రదాయ వస్త్రధారణలో ఉండి.. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా భక్తులకు సేవలు అందించాలని కోరారు. గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. హెూటళ్ల వద్ద ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ పత్రాలు కనిపించేలా ఉంచాలని.. డిజిటల్ చెల్లింపులకు ఏర్పాట్లు చేయాలని ఆయన హితవు పలికారు. హెూటల్ లైసెన్స్‌ను గడువులోగా పునరుద్ధరించు కోవాలని.. అన్ని హెూటల్‌లలో ధరల పట్టికను కనిపించేలా ఉంచాలని స్పష్టం చేశారు. ఆహార పదార్థాల తయారీలో సిలిండర్ల వినియోగంపై జాగ్రత్తలు తీసుకోవాలని.. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. హెూటళ్ల యజమానులు కలిసికట్టుగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని టీటీడీ అదనపు ఈవో పిలుపునిచ్చారు. భక్తులకు సురక్షితమైన తాగునీరు అందించాలని.. నీటిని, విద్యుత్‌ను పొదుపుగా ఉపయోగించుకోవాలని సూచించారు. త్వరలో 5 నుంచి 10 హెూటళ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ నిబంధనలు అమలు చేస్తామని అందుకు నిర్వాహకులు సహకరించాలని కోరారు. హెూటళ్లకు టీటీడీ అన్ని విధాలా సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలోనే తమ సమస్యలను హెూటళ్ల నిర్వాహకులు అదనపు ఈవో దృష్టికి తీసుకువచ్చారు. వాటిని విన్న సీహెచ్ వెంకయ్య.. అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# సప్త సముద్రాలు దాటి వెళ్లినా ఎవ్వరినీ వదలిపెట్టం..

**ఆంధ్రప్రదేశ్:** వైసీపీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతు న్న పోలీసులను.. తాము మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర హెచ్చరికలు చేశారు. కార్యకర్తలు పడుతున్న బాధలు చూస్తున్నానని జగన్ 2.0లో వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారు సప్తసముద్రాలు దాటి వెళ్లినా వదిలిపెట్టేది లేదని వార్నింగ్ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ కార్యకర్తలను అధికారులు, పోలీసులు వేధింపులకు గురి చేస్తున్నారని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. తాజాగా వైసీపీ కేంద్ర కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ.. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం.. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మున్సిపాలిటీ.. పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ ఛైర్ పర్సన్లు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలతో పాటు ఆయా జిల్లాల ముఖ్య నేతలతో వైఎస్ జగన్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టే వారిని ఎవ్వరినీ వదలమని హెచ్చరించారు.

రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ కార్యకర్తలు పడుతున్న బాధలు చూస్తున్నానని.. ఈ సందర్భంగా తాను హామీ ఇస్తున్నానని వైఎస్ జగన్ తెలిపారు. కేవలం వైసీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు కార్యకర్తలు పడుతున్న బాధను చూశానని.. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అధిక ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ కార్యకర్తలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని వెల్లడించారు. ఎవ్వరినీ వదలం.. ఎక్కడున్నా వదలమని తేల్చి చెప్పారు. కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోవాలని ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులకు జగన్ సూచించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని చట్టం ముందు నిలబెడదామని పేర్కొన్నారు.

ఇవాళ ప్రభుత్వం, పోలీసులు చేస్తున్న దుర్మార్గం.. వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో రేపు అదే పెరుగుతుందని జగన్ తెలిపారు. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడ ఉన్నా.. ఒకవేళ రిటైర్ అయినా.. ఇంకా సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టేది లేదని తేల్చి చెప్పారు. అప్పుడు మామూలుగా ఉండదని మాస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రశ్నించకూడదని నిరంకుశత్వం, డైవర్షన్.. తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు, సంబంధం లేని కేసుల్లో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి రాజకీయాలు గతంలో ఎన్నడూ చూడలేదని పేర్కొన్నారు. ప్రజల్లో చులకన అయ్యారు కాబట్టే చంద్రబాబు ఇవన్నీ చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు.

ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని.. దీంతో ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని జగన్ తెలిపారు. ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా.. వెంటనే వాటిని పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఒకరోజు తిరుపతి లడ్డూ అని.. ఇంకోరోజు సినీ నటి కేసు అని.. ప్రజలను ఏమార్చుతున్నారని మండిపడ్డారు. కూటమి నేతలకు ప్రజల్లోకి వెళ్లే ధైర్యం లేదని.. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేరని అన్నారు. విద్యార్థులు, రైతులు, యువత, పింఛన్‌దారులు తమ డబ్బులు ఏమయ్యాయని అడుగుతారని.. ఎన్నికల ముందు మాట ఇచ్చి, ఇప్పుడు మోసం చేయడంతో సమాధానం చెప్పలేని దుస్థితి వచ్చిందని వైఎస్ జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# మాజీ ఎమ్మెల్యే భర్త హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు..

**కర్నూలు:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో కర్నూలు జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2017లో జరిగిన ఈ హత్య కేసులో 11 మంది నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పింది. ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధించింది. ప్రస్తుత ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పేరును గతంలోనే తొలగించారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న మరోకరు చనిపోయారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి భర్త చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించి ంది. ఈ కేసును విచారిస్తున్న కర్నూలు జిల్లా కోర్టు.. గురువారం తీర్పు వెల్లడించింది. దీనిలో భాగంగా ఈ కేసులో నిందితులగా ఉన్న 11 మందికి కర్నూలు జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. దానితోపాటుగా ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధించింది. ఈ మేరకు జిల్లా జడ్జి కబర్ది తీర్పు వెల్లడించారు. కృష్ణగిరి మండలంలో వైసీపీ నేత చెరుకులపాడు నారాయణరెడ్డి 8 సంవత్సరాల క్రితం అనగా 2017, మే 21న హత్యకు గురయ్యారు. ఇక ఈ కేసులో 29 మంది సాక్షులను విచారించిన కోర్టు.. వారిలో ఐదుగురిని నిర్దోషులుగా ప్రకటించింది. అంతేకాక ప్రస్తుత పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, దేవనకొండకు చెందిన కప్పట్రాళ్ల బుజ్జమ్మ పేర్లను గతంలోనే.. న్యాయస్థానం ఆదేశాల మేరకు తొలగించారు. ఈ హత్య కేసులో మొత్తం 19 మంది నిందితులు కాగా వారిలో ఒకరు మృతి చెందారు. కేఈ శ్యాంబాబు, బుజ్జమ్మతో పాటుగా మరో ఐదుగురి పేర్లను కేసు నుంచి తొలగించారు. ఇక, 11 మంది నిందితులైన రామాంజనేయులు, రామానాయుడు, రామకృష్ణ, బాలు, చిన్న ఎల్లప్ప, పెద్ద ఎల్లప్ప, వెంకట్రాముడు, గంటల శ్రీను, నారాయణ, బీసన్న గారి రామాంజనేయులు, పెద్ద బీసన్నకు కోర్టు జీవిత ఖైదు శిక్షతో పాటుగా 1000 రూపాయల జరిమానా కూడా విధించింది.

రామకృష్ణాపురంలో ఓ వివాహానికి హాజరై వస్తుండగా క్రిష్ణగిరి సబ్ స్టేషన్ దగ్గర.. నారాయణరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. రాజకీయ ప్రత్యర్థులు కాపుగాసి అతి కిరాతకంగా నారాయణ రెడ్డిని హత్య చేశారు. ఈ సంఘటనలో నారాయణరెడ్డి తో పాటు ఆయన అనుచరుడు బోయ సాంబశివుడు కూడా హత్యకు గురయ్యారు. నారాయణరెడ్డి అనుచరుడు కృష్ణమోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు 19 మంది నిందితులపై కేసు నమోదు చేశారు. ఇకఈ జంట హత్యల కేసులో 19 మంది నిందితులు కాగా ఒకరు మృతి చెందారు. ప్రస్తుత పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు కూడా గతంలో నిందితుడిగా ఉండేవారు. సుదీర్ఘకాలం విచారణ అనంతరం 11 మందికి శిక్ష విధించింది కోర్టు.. సాక్షాధారాలు రుజువు కాకపోవడంతో మిగితావారిని నిర్దోషులుగా ప్రకటించింది.

# ఆ శక్తి నాకు మాత్రమే ఉంది



**ఆంధ్రప్రదేశ్:** పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్–పాక్ సరిహద్దులో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ సమ యంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ స్పందిస్తూ.. ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపేం దుకు తాను ప్రయత్నిస్తున్నానని తెలిపారు. ఇందు కోసం అమెరికాలోని నాయకులను కలిశానని.. మే 10న మోదీ, అమిత్ షాతో భేటీ తర్వాత పాకిస్తాన్ వెళ్తానని సంచలన కామెంట్స్ చేశారు.

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ దాడులు నిర్వహించి దాదాపు 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ప్రస్తుతం పాక్–ఇండియా బోర్డర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సరిహద్దు ప్రాంతాల ప్రజల్లో యుద్ధ భయం నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన కామెంట్స్ చేశారు. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని నివారించేందుకు తాను ప్రయత్నిస్తున్నానని అన్నారు.

నేడు అనంతపురంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు రాత్రింబవళ్లు ప్రయత్నిస్తున్నానని తెలిపారు. అమెరికాలోని కీలక నాయకులను మూడు రోజుల క్రితం రహస్యంగా కలిశానని.. యుద్ధాన్ని ఆపే శక్తి తనకే ఉందని వారు చెప్పారని వివరించారు. మే 10న ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలను కలిసిన అనంతరం.. ఆదివారం పాకిస్తాన్ వెళ్తున్నాని కేఏ పాల్ వెల్లడించారు. పాకిస్తాన్ యుద్ధం ఆపే ప్రయత్నాల్లోనే ఉందని ఆయన పేర్కొన్నారు. 2002లో ప్రధాని మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాను పాకిస్తాన్ వెళ్ళిన విషయాన్ని పాల్ గుర్తు చేశారు. భారత్ ఉగ్రవాదులను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటోందని పాక్ పౌరులను కాదని ఆయన స్పష్టం చేశారు.

ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది..

ఇక పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా.. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలకు వివరించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో.. మెరుపు దాడుల్లో దాదాపు 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని.. పాక్ ప్రతిదాడి చేస్తే సమర్థంగా తిప్పికొడతామని హెచ్చరించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. అన్ని పార్టీలు ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు తెలిపాయని, జాతీయ భద్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాయని పేర్కొన్నారు. భారత సైన్యాన్ని ప్రశంసిస్తూ కేంద్ర ప్రభుత్వం, సైన్యం తీసుకునే చర్యలకు మద్దతు ఇస్తామని పార్టీలు తెలిపాయని ఆయన వెల్లడించారు.

# ఈ జిల్లాల్లో మాడు పగిలే ఎండలు..

**ఆంధ్రప్రదేశ్:** ఏపీ ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రేపు రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని హెచ్చరించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 42-43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని %ఇూా–ణహీూ% తెలిపింది. వడగాలులు వీచే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అయితే కొన్ని జిల్లాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు తీవ్రత పెరిగింది. భానుడి ప్రతాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతూ.. బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. మధ్యాహ్నం సమయంలో రాష్ట్రంలోని రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఎండలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. రేపు (మే 7) రాష్ట్రంలో 42 డిగ్రీ సెంటిగ్రేడ్ నుంచి 43.5 డిగ్రీ సెంటిగ్రేడ్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఎండీ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు.

మన్యం జిల్లా పాలకొండ, తూర్పుగోదావరి జిల్లా గోకవరం, కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలాలతో పాటు మరో 21 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అదే సమయంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. రేపు అల్లూరి జిల్లాలో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలకు



ఛాన్స్ ఉందని చెప్పారు. మిగిలిన జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం పేర్కొన్నారు. పిడుగుపాటు, ఎండతీవ్రత పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

1వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

1శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉండటానికి తరచూ నీరు తాగుతూ ఉండాలి.

1లేత రంగుల్లో వదులుగా ఉండే కాటన్ దుస్తులు వేసుకోవాలి.

1ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నేరుగా ఎండలో తిరగకపోవడం మంచిది.

1బయటకు వెళ్లినప్పుడు తలకు, ముఖానికి గొడుగు లేదా టోపీతో రక్షణ కల్పించాలి.

1చర్మాన్ని హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి కాపాడుకోవడానికి సన్‌స్క్రీన్ లోషన్‌ను ఉపయోగించాలి.

1సులభంగా జీర్ణమయ్యే, పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలి. వేయించిన, కారంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలి.

1మద్యం, కెఫిన్ కలిగిన పానీయాలకు దూరంగా ఉండాలి. ఇవి శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి.

1తరచూ చల్లటి నీటితో ముఖం, మెడ కడుక్కోవడం, స్నానం చేయడం లాంటివి చేయాలి.

1అధిక దాహం, తక్కువ మూత్రవిసర్జన, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలి.

1డీహైడ్రేషన్ ఎక్కువగా ఉంటే ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ తీసుకోవాలి.

1వృద్ధులు, పిల్లలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి వారిని ప్రత్యేకంగా జాగ్రత్తగా చూసుకోవాలి.

# రైతులకు 20 వేలు, తల్లికి వందనంపైనా అప్డేట్..



**ఆంధ్రప్రదేశ్:** కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతిని రాజధానిగా కొనసాగిస్తూ, పునర్విభజన చట్టం లోనూ పేరు మార్పునకు ఆమోదం తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మున్సిపల్ శాఖకు సంబంధించిన 281 పనులకు అనుమతి లభించింది. అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించినందుకు ప్రధాని మోదీకి కేబినెట్ కృతజ్ఞతలు తెలిపింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ముఖ్యమైన తీర్మానాలపై చర్చించి ఆమోదం తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ పథకాలతో పాటుగా.. కీలక అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులు.. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఆమోదం తెలిపారు. ఏపీ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేర్చడం, ఏపీ పునర్విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనపై చర్చించి ఆమోదించారు. కేబినెట్ ఆమోదం తర్వాత కేంద్రానికి పంపే అవకాశం ఉంది. దేశ సరిహద్దులో యుద్ధ వాతావరణం, తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చర్చించారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన త్రివిధ దళాలకు కేబినెట్ అభినందనలు తెలిపింది. అలాగే ఏపీలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే అంశంపై నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో చేపట్టడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. లేబర్ అండ్ ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి 2019లో గత ప్రభుత్వం ఆమోదించి.. కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్న 3 బిల్లులను వెనక్కి తీసుకునే అంశంపై నిర్ణయం తీసుకున్నా రు. అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రివర్గం ధన్యవాదాలు తెలపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. రాజధాని అమరావతిని ఫ్రీ జోన్‌గా చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరినట్లు తెలుస్తోంది. మరోవైపు ఆపరేషన్ సిందూర్‌పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రధాని మోదీని ప్రశంసిస్తూ ఆసక్తికర ట్వీట్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని అనికేత్ అని అభివర్ణించారు.. అనికేత్ ఒక పేరు, ఒక సంకల్పమన్నారు. అనికేత్ అంటే ఇళ్లు లేకుండా అని అర్థం అని చెప్పుకొచ్చారు. అనికేత్ అనేది శివుడికి కూడా ఒక పేరు. విశ్వంలోని ప్రతి కణం ఒక ఇల్లు, అయినప్పటికీ అతనికి స్వంత ఇల్లు లేదు. నేడు, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, కామాఖ్య నుంచి ద్వారక వరకు మొత్తం భారతదేశాన్ని తనదిగా భావించిన అదే 'అనికేత్'. తాను నిరాశ్రయుడైనా 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన' కింద కోట్లాది మందికి ఇళ్లను అప్పగించాడు' అన్నారు.

**టీడీపీ ఎంపీ కుటుంబంలో విషాదం**

# ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం..

**ఆంధ్రప్రదేశ్:** ఉత్తరాఖండ్‌లో ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ఉత్తరకాశీలో గంగోత్రి వైపు పర్యాటకులతో వెళ్తున్న ప్రైవేట్ హెలికాప్టర్ కుప్పకూలి ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో అనంతపురం టీడీపీ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు ఉన్నారు. ఆయన సోదరి వేదవతి కుమారి మృతి చెందగా, బావ భాస్కర్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, విచారణకు ఆదేశించారు.

ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం జరిగింది.. పర్యాటకులతో ఉత్తరకాశీలో గంగోత్రి వైపు వెళ్తున్న ఓ ప్రైవేట్ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఆరుగు పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు.. అయితే ఈ ఘటనలో అనంతపురం టీడీపీ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కుటుంబసభ్యులు ఒకరు చనిపోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ హెలికాప్టర్ ప్రమాదంలో అంబికా లక్ష్మీనారాయణ సోదరి వేదవతి కుమారి (48) చనిపోయారు.. బావ భాస్కర్ (51) తీవ్రంగా గాయపడ్డారు.. ఆయన రుషికేశ్‌లోని ఎయిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే చనిపోయినవారిలో విజయా రెడ్డి అనే తెలుగు మహిళ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిలో ఐదుగురు మహిళలు ఉన్నారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో హెలికాప్టర్‌లో మొత్తం ఏడుగురు ఉన్నట్లు తెలుస్తోంది. అంబికా లక్ష్మీనారాయణ ఈ ఘటనపై సమాచారాన్ని తెలుసుకునే పనిలో



ఉన్నారు.. ఉత్తరాఖండ్‌లో అధికారుల్ని సంప్రదిస్తున్నారు.

ఈ ప్రవైవేట్ హెలికాప్టర్ ఉత్తరకాశీలో గంగోత్రి వైపు వెళ్తుండగా ఇవాళ ఉదయం 9 గంటల ప్రాంతంలో.. ఏం జరిగిందో తెలియదు కానీ.. గంగ్నాని ప్రాంతం సమీపంలో ఒక్కసారిగా హెలికాప్టర్ కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స అందిస్తున్నారు. పోలీసులు, సహాయక సిబ్బంది ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా చెబుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

హెలికాప్టర్‌లో టెక్నికల్ సమస్య తలెత్తిందా లేక ఇంకేదైనా కారణం వల్ల ప్రమాదం జరిగిందా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది . ఈ ఘటనపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ఈ దుర్ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని, ప్రమాదంపై విచారణ జరపాలని అధికారులను ఆదేశించినట్టు పుష్కర్ సింగ్ ధామి తెలిపారు.

ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్ర జరుగుతోంది.. ఈ యాత్ర కోసం, పవిత్ర పుణ్య క్షేత్రాలు (యమునోత్రి, గంగోత్రి, కేధార్‌నాథ్, భద్రీనాథ్) దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకులు పర్యాటకులు వస్తున్నారు. ఈ నెల 2వ తేదీ నుంచి ప్రారంభమైన యాత్రకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అయితే ఈ యాత్రకు పర్యాటకులు హెలీకాప్టర్‌ను ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలోనే హెలీకాప్టర్‌లో వెళుతుండగా కుప్పకూలిపోయింది. చార్‌ధామ్ యాత్ర ప్రారంభైన 5 రోజులకే ఈ ప్రమాదం జరగడం బాధాకరం. అయితే వీరిలో తెలుగువారు.. అందులో ఎంపీ సోదరి చనిపోవడం విషాదం నింపింది.

పర్యాటకులతో ఉత్తరకాశీలో గంగోత్రి వైపు వెళ్తున్న ఓ ప్రైవేట్ హెలికాప్టర్ కుప్పకూలింది. అయితే ఈ ఘటనలో అనంతపురం టీడీపీ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కుటుంబసభ్యులు ఒకరు చనిపోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. అంబికా లక్ష్మీనారాయణ సోదరి వేదవతి కుమారి (48) చనిపోయారు.. బావ భాస్కర్ (51) తీవ్రంగా గాయపడ్డారు..




# ఇండియా-పాక్ మధ్య ఉద్రిక్తతలు..

హైదరాబాద్: పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం దేశంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కరాచీ బేకరీల యాజామన్యం ఆందోళన చెందుతోంది. విశాఖపట్నంలో ఒక బేకరీపై దాడి జరగడంతో.. హైదరాబాద్‌లోని కరాచీ బేకరీల యజమనాలు అప్రమత్తమయ్యారు. తాము వంద శాతం భారతీయులమేనని.. దేశ విభజన తర్వాత 1953లోనే ఇక్కడ బేకరీలు ఏర్పాటు చేసినట్లు ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేశాయి. కేవలం చరిత్ర ఆధారంగానే కరాచీ అని పేరు పెట్టాల్సి వచ్చిందని చెబుతున్నారు.

పహల్గాం ఉగ్రదాడి దేశవ్యాప్తంగాతీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ దాడిలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు ప్రతీకారంగా.. భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై మెరుపు దాడులు నిర్వహించి ంది. ఈ ఆపరేషన్‌లో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు కేంద్రం ప్రకటించింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత దేశంలోని కరాచీ బేకరీలకు కొత్త కష్టం వచ్చింది. పాకిస్తాన్ ప్రధాన నగరాల్లో ఒకటైన కరాచీ పేరుతో ఇండియాలో బేకరీలు ఉన్నాయి. హైదరాబాద్ నగరంలోనూ పలు ప్రాంతాల్లో కరాచీ బేకరీలు ఉన్నాయి.

అయితే ఉగ్రదాడి, రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో కరాచీ బేకరీల యాజమాన్యం భయాందోళనలకు గురవుతుంది. రెండ్రోజుల క్రితం విశాఖలోని కరాచీ బేకరీపై హిందూ జన జాగరణ సమితి సభ్యులు దాడి చేశారు. దీంతో హైదరాబాద్ నగరంలోని కరాచీ బేకరీల ముందు ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేశారు. మమ్మల్ని భారతీయులుగానే గుర్తించండి అంటూ కరాచీ బేకరీ యాజమాన్యం ప్రత్యేకంగా బోర్డులు పెట్టింది. దేశ విభజన తర్వాత తాము పాకిస్తాన్ నుంచి వలస వచ్చి 1953 లోనే ఇక్కడ వ్యాపారం ప్రారంభించామంటూ బోర్డులు పెట్టారు.

'కరాచీ బేకరీ వంద శాతం ఇండియన్ బ్రాండ్. హైదరాబాద్‌లోనే 1953లో బేకరీని మ్నొదటగా ప్రారంభించాం. మా బేకరీకి ఉన్న పేరు చరిత్రలో ఒక భాగమే. అది జాతీయతకు సంబంధించినది కాదు. మేం భారతీయులమని గర్వంగా చెబుతున్నాం.' అని కరాచీ బేకరీల ముందు బోర్డులు పెట్టడంతో పాటు జాతీయ జెండాలను ఏర్పాటు చేశారు. ఈ బోర్డులు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఖాన్చంద్ రామ్నాని అనే సింధీ హిందూ 1947లో భారతదేశ విభజన సమయంలో కరాచీ నుంచి హైదరాబాద్‌కు వలస వచ్చా డు. ఆ తర్వాత 1953లో బేకరీని స్థాపించారు. ఈ బేకరీకి పాకిస్తాన్‌లోని కరాచీ నగరం పేరు పెట్టారు. హైదరాబాద్‌లోని మొజాంజాహి మార్కెట్ పక్కన రామ్నాని మొదటి కరాచీ బేకరీని ప్రారంభించారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో 20 బ్రాంచిలు ఉండగా దేశ, విదేశాల్లోనూ కరాచీ బేకరీకి బ్రాంచిలు ఉన్నాయి.

# హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభం..

హైదరాబాద్: భూకబ్జాలు, ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణల వంటి సమస్యలకు చెక్ పెట్టడం కోసం తెలంగాణ ప్రభుత్వం.. ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించింది. అదే హైడ్రా (హైదరాబాద్ విపత్తు స్పందన ఆస్తుల పర్యవేక్షణ పరిరక్షణ ఏజెన్సీ) అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఇక రేవంత్ సర్కార్ తీసుకువచ్చిన హైడ్రాకు చట్టబద్దత లేదన్న విమర్శలు రావడంతో.. ఏకంగా చట్టాన్ని సవరించి మరీ హైడ్రాకు చట్టబద్ధతను కల్పించారు. అంతేకాక హైడ్రాకు విస్తృత అధికారాలు కల్పిస్తూ గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. ఇక హైడ్రా పరిధిని మరింత విస్తరిస్తూ.. ఏకంగా ప్రత్యేక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం.. దాన్ని ఏర్పాటు చేసింది. నేడు మే 8, గురువారం నాడు దాన్ని ప్రారంభించనున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హైడ్రా ఆధ్వర్యంలోని పోలీసు స్టేషన్ నేడు అందుబాటులోకి రానున్నట్టు కమిషనర్ ఏ.వి.రంగనాథ్ వెల్లడించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు దీన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ పోలీస్ స్టేషన్ ప్రత్యేకంగా హైడ్రా సంస్థకు మద్దతుగా నిర్మించబడింది. రాణిగంజ్‌లోని బుద్ధభవన్ పక్కనున్న జీం2 భవనంలో ఈ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. 10,500 చదరపు అడుగులు విస్తీర్ణంలో దీన్ని నిర్మించారు.




**తొలి ఎస్‌హెచ్‌ఓగా తిరుమల్...**

హైడ్రా పోలీస్ స్టేషన్‌కు ఏసీపీ తిరుమల్ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక ఈ స్టేషన్లో ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, 12 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 30 మంది కానిస్టేబుళ్లు విధులు నిర్వహించనున్నారు. ఈ హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రత్యేకంగా చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూముల ఆక్రమణల కేసులపై దృష్టి సారించనుంది. ఇప్పటికే ఇతర పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన పలు భూకబ్జా కేసులను, నూతనంగా ఏర్పాటుకానున్న హైడ్రా పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసే అవకాశముంది. దీనివల్ల సంబంధిత వ్యవహారాలపై మరింత వేగంగా స్పందించేందుకు, నిర్భయంగా చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది.

# ఆధార్ కార్డు లేకున్నా ఉచిత ప్రయాణం..

తెలంగాణ: ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. అయితే మహిళలు ఉచిత ప్రయాణానికి ఆధార్‌తో పాటు ఇతర గుర్తింపు కార్డులను కూడా ఉపయోగించవచ్చని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. సజ్జనార్ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నారు. ఆర్టీసీ సేవలను మెరుగుపరచడం, సంస్థను లాభాల బాట పట్టించడం ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుండి.. ఇది అనేక మంది మహిళలకు ఎంతో ఉపయోగకరంగా మారింది.

ఈ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకోవాలంటే.. మహిళలు తమ గుర్తింపు కార్డును ఆర్టీసీ కండక్టర్ లేదా డ్రైవర్‌కు చూపించి జీరో టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే.. ఈ విషయంలో ప్రయాణికుల నుండి వచ్చిన సందేహాలకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఇటీవల ఒక స్పష్టతనిచ్చారు. ఒక నెటిజన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. ఉచిత ప్రయాణం కోసం కండక్టర్లకు కొన్ని ప్రత్యేక గుర్తింపు కార్డులను చూపించవచ్చని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి గుర్తింపు కార్డులను ప్రయాణానికి అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆధార్ కార్డు మాత్రమే తప్పనిసరి కాదని.. ఇతర అధికారిక గుర్తింపు పత్రాలను కూడా వినియోగించుకోవచ్చని ఆయన తెలియజేశారు.



టికెట్ తీసుకోమంటే.. చంద్రబాబు వీడియో చూపించారు.. ఇదేందమ్మా?

గతంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడానికి ఆధార్ కార్డును మాత్రమే గుర్తింపుగా అడిగేవారు. అయితే.. ఇప్పుడు ఓటర్ ఐడి కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఇతర గుర్తింపు పత్రాలను కూడా అనుమతించడంతో.. ఆధార్ కార్డు లేని మహిళలకు ఇది ఎంతో ఉపశమనం కలిగించింది. అయితే.. మహిళలు ఏ గుర్తింపు కార్డు చూపించినా, వారు తెలంగాణ రాష్ట్రానికి చెందినవారై ఉండాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు.

వీసీ సజ్జనార్ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి సంస్థలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆయన ఆర్టీసీ సేవలను మెరుగుపరచడం ద్వారా ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని అందించడానికి కృషి చేస్తున్నారు.

సంస్థను లాభాల బాటలో నడిపించడం.. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఆయన ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాలను సాధించడానికి ఆర్టీసీ అనేక నూతన కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం తెలంగాణలోని మహిళల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చింది. ఇది వారి ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా.. వారి ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరిచింది.

# ప్రతి జిల్లాకు క్యాన్సర్ సెంటర్..

## మెడికల్ కాలేజీ భూమి పూజలో మంత్రి వ్యాఖ్యలు..

తెలంగాణ: ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకు అనేక చర్యలు తీసుకుంటోంది. ఖమ్మంలో కొత్త మెడికల్ కాలేజీని ప్రారంభించడంతో పాటు.. రాష్ట్రవ్యాప్తంగా ట్రామా సెంటర్లు, క్యాన్సర్ నిర్ధారణ కేంద్రాలు, డయాలసిస్ సౌకర్యాలను మెరుగుపరుస్తోంది. మారుమూల ప్రాంతాలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి దామోదర రాజ నరసింహ అన్నారు. రాబోయే వైద్య నియామకాల నోటిఫికేషన్లలో ఎస్సీ వర్గీకరణ అమలు ఉంటుందని.. దీనివల్ల ఎవరికీ నష్టం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ అనేక కీలక కార్యక్రమాలు చేపడుతోంది. రాష్ట్రంలో వైద్య సదుపాయాలను మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇందులో భాగంగానే ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో కొత్త మెడికల్ కాలేజీకి భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కల అని మంత్రి రాజనర్సింహ అన్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ తీసుకుంది. గోదావరి పరివాహక ప్రాంతంలో వైద్య విద్యను అందుబాటులోకి తేవడం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలు వైద్యం కోసం హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ దగ్గర్లోనే నాణ్యమైన వైద్య సేవలు



పొందగలుగుతారు. అంతేకాకుండా.. రాష్ట్రంలో అవసరమైన అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదాల బాధితులకు సత్వర వైద్య సహాయం అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాల్లో మొబైల్ క్యాన్సర్ సెంటర్, ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా ఇప్పటికే చర్యలు ప్రారంభించామని.. త్వరలో 80 ట్రామా సెంటర్లను ఏర్పాటు చేస్తామని మంత్రి రాజనర్సింహ తెలిపారు. ఒక్కో ట్రామా సెంటర్‌కు సుమారు 5 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

**వైద్యుల బాధ్యత..**

వైద్యులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదని మంత్రి రాజనర్సింహ అన్నారు. వైద్యులు దేవుడితో సమానంగా ప్రజలు భావిస్తారని.. ఆ నమ్మకాన్ని నిజం చేయాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని ఆయన గుర్తు చేశారు.

**ఉద్యోగాల భర్తీ..**

ప్రభుత్వం వైద్య శాఖలో ఖాళీలను భర్తీ చేయడానికి చురుగ్గా చర్యలు తీసుకుంటోంది. ఇప్పటివరకు 8 వేల పోస్టులను భర్తీ చేశామని.. త్వరలో మరిన్ని పోస్టులను భర్తీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే నోటిఫికేషన్లలో ఎస్సీ వర్గీకరణ అమలు ఉంటుందని.. దీనివల్ల ఎవరికీ నష్టం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**ఇతర ఆరోగ్య కార్యక్రమాలు..**


వరంగల్ జిల్లాలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి మెరుగైన చికిత్స అందించవచ్చు.

డయాలసిస్ రోగుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. డయాలసిస్ సేవలు అవసరమైన వారికి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం సహాయం చేస్తుంది.

ప్రతి ఆదివాసీ మండలానికి రెండు అంబులెన్సులు కేటాయించారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలోని వందనం, కోడుమూరు ప్రాంతాల్లో నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల స్థానికంగానే నర్సింగ్ విద్య అభ్యసించే అవకాశం లభిస్తుంది. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ వంటి నగరాల్లో సి-సెక్షన్ ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటిని తగ్గించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయనుందని మంత్రి తెలిపారు.

# విభజన తర్వాత మా తాత పాకిస్థాన్ నుంచి వచ్చేశాడు..

హైదరాబాద్: కరాచీ బేకరీ 70 ఏళ్లుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో, దేశవ్యాప్తంగా పేరుగాంచింది. అయితే, పహల్గాం ఉగ్రదాడి తర్వాత బేకరీ పేరు మార్చాలనే డిమాండ్లు పెరిగాయి. దీంతో కరాచీ బేకరీ వ్యవస్థాపకుల వారసులు తమకు మద్దతు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం, పోలీసులను కోరారు. తాము దేశ విభజన సమయంలో కరాచీ నుండి వచ్చి ఇక్కడ వ్యాపారం ప్రారంభించామని వారు తెలిపారు. తమది హైదరాబాద్ అని.. ఇది పాకిస్థాన్ బ్రాండ్ కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వివరాలు..



కరాచీ బేకరీకి రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక దేశ వ్యాప్తంగా మంచి క్రేజ్ ఉంది. విదేశాల్లో సైతం ఔట్‌లెట్లు స్థాపించారు. వెజ్ స్నాక్స్, నాణ్యమైన, రుచికరమైన కేకులు,కుకీస్, ఇతర చిరుతిళ్లకు కరాచీ బేకరి పెట్టింది పేరు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో కరాచీ బేకరీ బ్రాంచెస్ ఉన్నాయి. మొన్నటి వరకు కూడా వీరి వ్యాపారం జోరుగా సాగింది.అయితే పహల్గాం ఉగ్ర దాడి తర్వాత కరాచీబేకరి యాజమాన్యం బిక్కు బిక్కుమంటు గడపాల్సిన పరిస్థితి తలెత్తింది. అంతేకాక కరాచీ బేకరి వ్యవస్థాకుడి వారసులు మీడియాతో మాట్లాడుతూ.. తమకు మద్దతివ్వాల్సిందిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ, కమిషనర్‌లను అభ్యర్థించారు.

కరాచీ బేకరి వ్యవస్థాపకులు అయిన ఖాన్‌చంద్ రామ్నాని వారసులు తాజాగా 'న్యూస్ ఏజెన్సీ పీటీఐతో మాట్లాడారు. 'కరాచీ బేకరి స్థాపించి 70 ఏళ్లకు పైనే అవుతోంది. 1947లో దేశ విభజన జరిగిన సమయంలో సింధీ హిందూ అయిన మా తాత గారు ఖాన్‌చంద్ రామ్నాని కరాచీ నుంచి హైదరాబాదుకు వలస వచ్చారు. ఆ తర్వాత 1953లో మొజాంజాహి మార్కెట్‌లోని సీనా బేకరీ పక్కన హైదరాబాదులో మొదటి కరాచీ బేకరీని ప్రారంభించారు' అని వారు తెలిపారు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే తమకు (కరాచీ బేకరి) 23 శాఖలు ఉన్నాయని చెప్పారు. 'మాది ఇండియానే. ఇది పాకిస్థాన్ బ్రాండ్ కాదు. దయచేసి పేరు మార్చుకోమని చెప్పవద్దు. ఈ విషయంలో తెలంగాణ సీఎం సాబ్, డీజీపీ, కమిషనర్ మాకు మద్దతివ్వాలని కోరుతున్నాం' అని ఖాన్‌చంద్ రామ్నాని వారసులు అభ్యర్థించారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత దేశంలోని కరాచీ బేకరీలకు కొత్త కష్టం వచ్చింది. ఈబేకరీ పేరు కరాచీ.. ఇది పాకిస్తాన్ ప్రధాన నగరాల్లో ఒకటైన కరాచీ నగరాన్ని సూచిస్తుంది. కరాచీ బేకరి పేరు మార్చాలంటూ.. రెండ్రోజుల క్రితం విశాఖలోని కరాచీ బేకరీపై హిందూ జన జాగరణ సమితి సభ్యులు దాడి చేశారు. దీంతో హైదరాబాద్ నగరంలోని కరాచీ బేకరీల ముందు ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేశారు. మమ్మల్ని భారతీయులుగానే గుర్తించండి అంటూ కరాచీ బేకరీ యాజమాన్యం ప్రత్యేకంగా బోర్డులు పెట్టింది. దేశ విభజన తర్వాత తాము పాకిస్తాన్ నుంచి వలస వచ్చి 1953 లోనే ఇక్కడ వ్యాపారం ప్రారంభించామంటూ బోర్డులు పెట్టారు.

# రైలు ఎక్కాలంటే చర్లపల్లికి వెళ్లాల్సిందే..

హైదరాబాద్: హైదరాబాద్ పరిసర ప్రాంతాల ప్రయాణికుల సౌకర్యార్థం చర్లపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి చెందుతోంది. వేసవి రద్దీని తట్టుకోవడానికి దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి - బెర్హంపూర్ మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ ప్రత్యేక రైళ్లు ప్రయాణికులకు సౌకర్యవంత మైన ప్రయాణాన్ని అందిస్తాయి. ఈ రైళ్ల రాకపోకలు, స్టేషన్ వివరాలు ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటాయి. చర్లపల్లి స్టేషన్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల ప్రయాణికులకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది సికింద్రాబాద్ జంక్షన్ రైల్వే స్టేషన్‌లోని రద్దీని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ స్టేషన్ హైదరాబాద్ శివారు ప్రాంతాల ప్రజలకు రైలు ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. ఇక్కడ ప్రయాణికుల సౌకర్యార్థం అనేక సదుపాయాలు ఉన్నాయి. వేసవి సెలవుల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి మీదుగా మరిన్ని ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ముఖ్యంగా చర్లపల్లి - బెర్హంపూర్ మధ్య ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించగా..ఆ రూట్‌లో వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. దక్షిణ మధ్య రైల్వే వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని చర్లపల్లి - బెర్హంపూర్ మధ్య 16 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ రైళ్ల వివరాల్లోకి వెళ్తే.. రైలు నంబర్ 07027 చర్లపల్లి నుండి బెర్హంపూర్ వరకు, ప్రతిశుక్రవార ం రాత్రి 8:15 గంటలకు బయలుదేరుతుంది.




# హైదరాబాద్‌లో టీసీఎస్ కొత్త ఆఫీస్..

హైదరాబాద్: హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ నగరాలతో పోటీపడుతోంది. నగరం ప్రధాన ఐటీ హబ్‌గా మారడంతో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. మాదాపూర్, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట ప్రాంతాల్లో ఆఫీస్ స్పేస్‌కు భారీ డిమాండ్ ఉంది. తాజాగా.. టీసీఎస్ కంపెనీ నానక్‌రామ్‌గూడలోని రాజపుష్ప పారడిగ్మ్‌లో 10 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని 15 ఏళ్లకు నెలకు రూ. 4.37 కోట్ల అద్దెతో లీజుకు తీసుకుంది. ఏడాదికి రూ. 52.44 కోట్లు అద్దె రూపంలో చెల్లించనుంది. ఈ భారీ లీజు వ్యవహారం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయింది.

హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతూ మహా నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరం లో పెట్టుబడులు పెట్టాయి. ముఖ్యంగా హైదరాబాద్ ప్రధాన ఐటీ హబ్‌గా మారింది. దీనికి అనుగుణంగానే నగరంలో రియల్ ఎస్టేట్ రంగం కూడా ఊహించని విధంగా అభివృద్ధి చెందింది. ఐటీ, రియల్ ఎస్టేట్ రంగాలు హైదరా బాద్ నగరాన్ని దేశంలోనే ఒక ముఖ్య మైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయి. ప్రధా నంగా మాదాపూర్, గచ్చిబౌలి ఫైనాన్షి యల్ డిస్ట్రిక్, కోకాపేట వంటి ప్రాంతాల్లో ఆఫీస్ స్పేస్‌కు భారీ డిమాండ్ ఉంది. ఆయా ప్రాంతాల్లో భారీగా ఐటీ కంపెనీలు ఉండటంతో కార్యాలయ నెలవారీ అద్దెలు కళ్లు చెదిరేలా ఉంటున్నాయి.

తాజాగా.. టాప్ ఐటీ సేవల సంస్థల్లో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హైదరాబాద్ నగరంలో ఓ కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకుంది. నానక్‌రామ్‌గూడ రాజపుష్ప పారడిగ్మ్‌లో ఏకంగా 10 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని టీసీఎస్ 15 సంవత్సరాల కాలానికి లీజుకు తీసుకుం ది. అయితే ఆఫీస్ స్పేస్ నెలవారీ అద్దె తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఈ స్థలం కోసం టీసీఎస్ నెలకు రూ. 4.37 కోట్ల అద్దె చెల్లించనుంది. అంతేకాకుండా, ఆరు నెలల అద్దెకు సమానమైన రూ. 26.2 కోట్లను సెక్యూరిటీ డిపాజిట్‌గా ముందే చెల్లించింది. మ్నొత్తం ఏడాది కాలానికి 52.44 కోట్లు అద్దె రూపంలో చెల్లించనుంది. రెంటల్ అగ్రిమెంట్ ప్రకారం.. ప్రతి ఏడాది 12 శాతం చొప్పున అద్దె పెరుగుదల ఉంటుంది.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అయిన రాజపుష్ప గ్రూప్ అభివృద్ధి చేసిన రాజపుష్ప పారడిగ్మ్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నడిబొడ్డున ఈ కమర్షియల్ బిల్డింగ్ నిర్మించింది. 2022లో నిర్మాణం పూర్త యిన ఈ భవనంలో 19 అంతస్తులు ఉన్నాయి. ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఫుడ్ కోర్ట్, గ్రీనరీ, జిమ్, ఏటీఎం వంటి ఆధునిక సౌకర్యాలు కల్పించారు. ఈ భవనం సమీపంలోనే విప్రో, ఐసీఐసీఐ, బ్రాడ్‌రిడ్జ్, ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ కార్పొరేట్ సంస్థలు కూడా ఉన్నాయి. దీంతో ఈ భవనాన్ని భారీ ఎత్తున అద్దె చెల్లించి టీసీఎస్ కంపెనీ లీజుకు తీసుకుంది. నెలవారీ అద్దె అన్ని కోట్లా అని చాలా మంది ఆశ్చర్యపోతున్నారు.

# తండ్రి కారు కొనివ్వకపోతే మాత్రం..

జనగామ: జిల్లా మరిగడికి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తండ్రి కారు కొనివ్వలేదన్న కారణంతో సాయిరాజ్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరేసుకుని సూసైడ్‌కు పాల్పడ్డాడు. క్షణికావేశంలో తీసుకున్న ఈ నిర్ణయం తల్లిదండ్రులకు తీరని బాధను మిగిల్చింది.

నేటి యువత విచక్షణ కోల్పోతున్నారు. చిన్న చిన్న సమస్యలకు, క్షణికావేశానికిలోనై ఎంతో విలువైన ప్రాణాలను తీసుకుంటూ తమ తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగుల్చుతున్నారు. భవిష్యత్తును ఊహించలేని తొందరపాటు నిర్ణయాలతో తిరిగిరాని లోకాలకు చేరుకుంటున్నారు. తాజాగా.. జనగామ జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మరిగడికి గ్రామానికి చెందిన ఓ 22 ఏళ్ల యువకుడు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకున్నాడు. తండ్రి కారు కొనివ్వలేదని మనస్తాపంతో గ్రామానికి చెందిన కూరాకుల సాయిరాజ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సాయిరాజ్ ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. అయితే తనకు కారు కొనిస్తే డ్రైవింగ్ వృత్తిలో స్థిరపడతానని గత కొన్ని రోజులుగా తండ్రిని అడుతున్నాడు. తండ్రి కనకయ్య మాత్రం తన వద్ద అన్ని డబ్బులు లేవని కారు కొనివ్వలేనని చెప్పాడు. దీంతో మనస్థాపం చెందిన సాయిరాజ్ బుధవారం (మే 7) వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. క్షణికావేశంలో కఠిన నిర్ణయం తీసుకొని తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చాడు. ఈ ఘటన స్థానికంగా విషాదం నింపింది. కారు కొనివ్వకపోతే మాత్రం ఇలాంటి నిర్ణయం తీసుకుంటారా..? అని స్థానికులు చర్చించుకుంటు న్నారు. తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**లారీ ఢీకొని వ్యక్తి మృతి..**

ఇక భూపాలపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కాటారం-భుపాలపల్లి జాతీయ రహదారిపై చింతకాని మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఇసుక లారీ అదుపు తప్పి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో తులసగారి రాజలింగం (55) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కాటారం మండలం ధన్వాడ గ్రామా నికి చెందిన రాజలింగం వ్యక్తిగత పనిపై కొత్తపల్లి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.